# 11న ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

కడప ఎయిర్ పోర్ట్, ఇడుపులపాయ, పులివెందులలో ఏర్పాట్ల పరిశీలన



2 లో

సూర్య

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

10 ఆదివారం, మార్చి 2024 పేజీలు: 08

## చెన్నూరులో సిఆర్పిఎఫ్ దళాలు మార్చ్ పాస్ట్



చెన్నూరు మేజర్ న్యూస్: రాష్ట్రములో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉన్నతధికారుల ఆదేశాల మేరకు చెన్నూరులో నియోజకవర్గానికి కేటాయించిన సీఆర్పిఎఫ్, సిఐఎస్ఎఫ్ కేంద్ర బలగాల పోలీసులు శనివారం చెన్నూరులోని వీధుల్లో రూట్ మార్చ్ చేపట్టారు.చెన్నూరు పోలీసు స్టేషన్ నుండి ప్రారంభమైన రూట్ మార్చ్ అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిం చేందుకు, ఓటర్లలో విశ్వాసం నింపేందుకు, రౌడీషీటర్లను హెచ్చరిం చేందుకు సిఆర్పిఎఫ్,సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ సిబ్బందితో కలిసి చెన్నూరు ఇన్‌స్పెక్టర్ పార్థసారథి ఆధ్వర్యంలో రూట్ మార్చ్ చేపట్టారు .చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొన్ని ప్రాంతాల గుండా పోలీసులు సాగారు.అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంచనియ ఘటనలు జరగకుండా రూట్ మార్చ్ చేపట్టడం జరుగుతుందని సిఐ తెలిపారు.ఈ రూట్ మార్చ్‌లో చెన్నూరు ఏఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ ని కలిసిన ముక్కా రూపానందరెడ్డి



అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తన తనయుడు ముక్కా సాయి విశాల్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రూపానందరెడ్డిని రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జిగా ప్రకటించడంతో వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జిగా తనను ప్రకటించడం చాలా ఆనందంగా ఉందని, అందరినీ కలుపుకొని పోయి, అందరి మద్దతుతో నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థిని తప్పనిసరిగా గెలిపిస్తామని, ఇప్పటికే వైసీపీపై తీవ్ర వ్యతిరేకత ఉందని, రాబోయే ఎన్నికల్లో తప్పనిసరిగా టిడిపి ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన తెలియజేశారు. ప్రజా సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చామని, ఇప్పటికే అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తాము ప్రజలకు ఏమి చేయదలుచుకున్నమో చేతల రూపంలో చూపించామని, భవిష్యత్తులో మరింతగా సేవలందించే అవకాశం లభిస్తుందని ఆయన తెలియజేశారు.

# గంగమ్మ జాతర రాయలసీమకే తలమానికం

-వైభవంగా గంగమ్మ జాతర

-జాతరకు అన్ని ఏర్పాట్లు

-భక్తులకు సకల సౌకర్యాలు



2 లో



## రిటైర్డ్ ప్రొఫెసర్ ఇంట్లో చోరీ చేసిన నిందితుడు అరెస్ట్

### రూ.2,80 లక్షలు నగదు సీజ్ చేసినట్లు వెల్లడించిన డిఎస్పీ ప్రసాద్ రెడ్డి

మదనపల్లి మేజర్ న్యూస్ : యజమానికి డ్రైవర్ గా పనిచేస్తూ నమ్మకద్రోహానికి పాల్పడడమే కాకుండా ఇంట్లో ఉన్న రెండు లక్షల 80 వేల రూపాయల నగదును చోరీ చేసిన దొంగను పోలీసులు ఎట్టికెలకు అరెస్టు చేసి కటకటాల పాలు చేశారు. నిధితుడి అరెస్టుకు సంబంధించి మదనపల్లి డిఎస్పీ ప్రసాద్ రెడ్డి, తాలుక సీఐ ఎన్ శేఖర్ కథనం మేరకు... మదనపల్లి మండలం తట్టి వారి పల్లి సమీపంలోని పుంగనూరు వాండ్ల పల్లెలో కాపురం ఉంటున్న రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటరెడ్డి కారు డ్రైవర్ గా పనిచేస్తున్న చంద్రశేఖర్ రెడ్డి ప్రొఫెసరకు నమ్మకానికి మారు పేరుగా ఉండే వాడన్నారు. ఈ క్రమంలో అతని నమ్మి ఇంటి తాళం ఒకటి కారు డ్రైవర్ చంద్రశేఖర్ రెడ్డి కి ఇచ్చి మరో తాళం యజమాని దగ్గరే ఉంచుకోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ప్రొఫెసర్ వెంకటరెడ్డి సొంత పనిపై బయట వెళ్లడంతో ఇంట్లో ఎవరూ లేనిది గమనించిన దొంగ చంద్రశేఖర్ రెడ్డి గత నెల 24న ప్రొఫెసర్ ఇంటి తాళాలు తెరిచి బీరువాలో ఉన్న నగదు రూ. 280000 చోరీ చేశాడని చెప్పారు. ఆలస్యంగా గుర్తించిన ప్రొఫెసర్. ఇంట్లో నగదు చోరీ జరిగిన విషయాన్ని మదనపల్లి తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సిఐ ఎన్ శేఖర్, ఎస్ఐలు రవికుమార, వెంకటేష్, ఏఎస్ఐ టెక్నికల్ సిబ్బందితో కలిసి క్లూస్ టీం ఇచ్చిన ఆధారాలతో రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటరెడ్డి ఇంట్లో నమ్మకద్రోహానికి పాల్పడి



నగదు చోరీ చేసిన నిందితుడు చౌడేపల్లి మండలం, కాట్పేరి గ్రామం, గురు మర్దనపల్లికి చెందిన ప్రకాశ్ రెడ్డి కొడుకు సంధి రెడ్డి గారి చంద్రశేఖర్ రెడ్డి(35)ని శనివారం మదనపల్లి ఆర్టీసీ బస్టాండ్ వద్ద అదుపులోకి తీసుకొని అతని వద్ద నగదు సీజ్ చేసి అరెస్టు చేశామని తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ రవికుమార్, వెంకటేష్, సుబ్రహ్మణ్యం, ఐడి పార్టీ సిబ్బంది మహమ్మద్, నరసింహులు, ప్రభాకర్ తదితరులను డి ఎస్ పి, సిఐ లు అభినందించి రివార్డులకు ఎస్పీకి రెకమెండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## అనుమనాతస్పద మృతి

పెండ్లిమర్రి మేజర్ న్యూస్: పెండ్లిమర్రి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన నీలం చిన్న వెంకటేష్(62) అనుమానా స్పద మృతికి గురయ్యాడు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని ఈ మృతిని చేదించే దిశగా ముందుకు వెళుతున్నారు. ఈ మృతికి కుటుంబ కలహాలా లేక మరే ఇతర కారణాలేమైనా ఉంటాయేమోనని పరిసర ప్రాంత ప్రజలు మాట్లాడు కుంటు న్నారు. మృతుడు నిర్మానుష్య ప్రదేశంలో బూడిదకావడం విచార కరం. ఈ మృతునికి ఒక కుమారుడు , ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుని కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు.

# గంగమ్మ జాతర రాయలసీమకే తలమానికం

మొదటి పేజీ తరువాయి

లక్కిరెడ్డిపల్లి,మేజర్ న్యూస్: రాయలసీమకే తలమానికమైన లక్కిరెడ్డిపల్లి గంగమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 11 12 వ తారీకుల్లో జరిగే ఈ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అత్యంత ప్రసిద్ధిగాంచిన భక్తుల పాలిట కల్పతరువు అయినటువంటి అనంతపురం గంగమ్మ తల్లి జాతర అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ఆలయ చైర్మన్ మురికినాటి రెడ్డయ్య, ఆలయ ఈవో చెమ్మర్తి రవీంద్ర రాజులు తెలిపారు. భక్తుల పాలిట కొంగుబంగారమై అనంతపురం గంగమ్మ తల్లి వెలసిలిందనీ, అనారోగ్యానికి గురైన వారికి అభయమిస్తూ భక్తుల పాలిట కల్పతరువుగా శోభిల్లుతూ,అత్యంత విశేష పూజలు అందుకుంటూ గంగమ్మ దేవత అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం వెలసిందన్నారు. గ్రామంలో ప్రతిఏటా లక్షలాదిమంది భక్తులతో ఘనంగా జాతర జరుగుతుందనీ, మహాశివరాత్రి రెండవ రోజు నుంచి జాతర ఉత్సవాలు ప్రారంభం అవుతాయనీ, అమ్మవారికి పుట్టినిల్లుగా భావించే కస్తూరి రాజు గారి పల్లె పంచాయతీలోని చాగల గుట్టపల్లి నుంచి గంగమ్మ తల్లి విగ్రహాన్ని మర్రిచెట్టు చౌటుపల్లి మీదుగా జాతర తిరిగే ప్రాంతానికి అధిక సంఖ్యలో భక్తులు ఊరేగింపుగా తీసుకువస్తారనీ, అనంతరం గంగమ్మ దేవాలయానికి ఉత్సవ విగ్రహాల రాగానే గుడి ముందర అమ్మవారికి బోనాలు సమర్పించి పూజా కార్యక్రమాలు చేస్తారనీ. అనంతరం అదే రోజు పిల్లలు లేని వారికి సిద్ధి పూజ అన్నంలో ప్రసాదంగా అందిస్తారన్నారు. అమ్మవారికి పూజలతో పాటు చాందిని బండ్లు, కుంకుమ పండ్లు ఆలయ ప్రదక్షిణలు చేసి భక్తులు తమ మొక్కులు తీర్చుకుంటారనీ, రెండు రోజులపాటు జాతరకు వచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం ఉచిత త్రాగునీరు తదితర సదుపాయాలు కల్పించడంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. సాయంత్రం మైలు తిరుణాల లో గంగమ్మ తల్లి ఉత్సవ విగ్రహాన్ని చేర్చడంలో తిరుణాల పరిసమాప్తి అవుతుందనీ వారు తెలియజేశారు.

## ఆలయ మహత్యం

లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామంలో ప్యారం వాళ్ల పల్లెకు చెందిన ప్యారం బుడ్డారెడ్డి తన మామిడి తోటకు కంచ వేయడానికి కంప చెట్లను బండ్లతో తోలుకుంటుండగా, ఒక కంప తొడుగు ఎంత ప్రయత్నించినా కదలక పోవడంతో ఏడు జతలు ఎడ్లను కట్టి లాగే ప్రయత్నం చేసిన లాభం లేకపోయింది. ఈ తంతుపై బుడ్డారెడ్డి విచార వదనంతో ఆరోజు రాత్రి ఆలోచిస్తుండగా మహామంత్ర శక్తులు కలిగిన చెల్లు వంశానికి చెందిన యాదవ కుటుంబీకులు చెల్లు నాగసుబ్బమ్మ చెల్లు గంగయ్య, పాలకొండ అనే ముగ్గురు గంగిరెద్దులు ఆట ఆడుకుంటూ ఆ ప్రదేశానికి చేరుకుంటారు వీరికి బుడ్డారెడ్డి విషయం తెలియజేయగా వారు అక్కడ మహా శక్తివంతమైన గంగమ్మ తల్లి వెలసినట్లు చరిత్ర చెబుతోంది. అదేరోజు రాత్రి బుడ్డారెడ్డి కి కూడా కలలో గంగమ్మ తల్లి కనిపించి నాపై ఉన్న కంప గురించి ఒక్కొక్క కొమ్మును తొలగించండి నేను మీకు ప్రత్యక్షమవుతానని అదే స్థలంలో గుడి నిర్మాణం చేపట్టాలని అమ్మవారు తెలిపారు. అప్పుడే అదే స్థలంలో గుడి నిర్మాణం చేపట్టి శ్రీశ్రీశ్రీ అనంత వరద నాయుడు అనే దేవత మూర్తి వెలసియున్నాడు. ఈ దేవత మూర్తి కలలో కనిపించి నేను గంగమ్మ తల్లి శక్తి ముందు ఎందుకు నిలవలేను కావున ఎడ్ల బండి సహాయంతో నన్ను దీన్ని పాడు గ్రామంలోని చేర్చవలసిందిగా కోరారు బుడ్డారెడ్డి తన ఎద్దుల బండి సాయంతో ఆ విగ్రహాన్ని దిన్నిపాడుకు తరలించినట్లు పూర్వీకులు చెప్పుకుంటారు. బుడ్డారెడ్డి గంగమ్మ తల్లి దేవతకు గర్భగుడిని నిర్మించగా రాయవరం రెడ్డి అసంపూర్తిగా ఉన్న గుడిని నిర్మించి పూర్తి చేశాడు గుడి నిర్మాణానంతరం గంగమ్మ తల్లికి బుడ్డారెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా వారి కుటుంబ సభ్యులు కొద్దిరోజుల్లోనే అనారోగ్యం పాలయ్యారు దీంతో విచారణ వ్యక్తం చేస్తున్న బుద్ధారెడ్డి కలలో గంగమ్మ తల్లి ప్రత్యక్షమై తమ గురించి తెలిసిన చెల్లు వంశస్థులు పూజా కార్యక్రమాలు బాధ్యతలు అప్పగించాలని అమ్మవారి కోరారు. ప్రతి ఏడాది మాఘమాసం శుద్ధ పాడ్యమి నాటి నుంచి పాల్గొన్న మాసం శుద్ధ విద్య వరకు జాతర కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా తెలియజేసినట్లు చెబుతుంటారు గంగమ్మ తల్లి ఆజ్ఞానుసారం బుడ్డారెడ్డి చెల్లు వంశస్తులను పిలిపించి బాధ్యతలను అప్పగించారు. అప్పటినుంచి జాతర అంగరంగ వైభవంగా జరిపించడం ఆనవాయితీగా మారింది 18వ శతాబ్దం చివరి కాలంలో పరిపాలిస్తున్న నవాబులు కూడా గంగమ్మ తల్లి శక్తిని గ్రహించి నిత్యం పూజారి కార్యక్రమాలు నిర్వహించడానికి అర్చకులకు 34 ఎకరాల భూములను మాన్యంగా కేటాయించారు.

## జాతరకు వచ్చే మార్గాలు

గంగమ్మ జాతర జరిగే ప్రాంతానికి భక్తులు చేరుకోవడానికి రోడ్డు మార్గం ఐదు మార్గాలలో భక్తులు రావచ్చు. కడప నుంచి రామాపురం ద్వారా కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలోని కొండపల్లి నుంచి చిట్లూరు నుంచి, రాయచోటి వేంపల్లి రహదారిలోని మర్రిచెట్టు నుంచి, లక్కిరెడ్డిపల్లి మండలం కేంద్రంలోని మండల కార్యాలయం నుంచి గంగమ్మ జాతరకు భక్తులు రావచ్చని ఆలయం నిర్వాహకులు తెలిపారు.

## కుంకుమ బండ్ల ఊరేగింపు

గంగమ్మ తల్లి వారికి వీరబల్లి మండలంలోని సోమవారం పంచాయతీ లోని పుత్తవాండ్లపల్లి, వంగిమల్ల పంచాయతీలోని పోలు చిన్నారెడ్డి గారి పల్లె నుండి ప్రతి సంవత్సరం కుంకుమ బండ్లు కట్టడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ కుంకుమ బండ్ల తో మొదటిగా గుడి చుట్టూ ప్రదక్షిణం చేసిన తర్వాతనే చాందిని బండ్లు గుడి చుట్టూ ప్రదక్షిణం చేస్తాయి ఎంతో విశిష్టతకు కుంకుమ బండ్లు ప్రత్యేకగా వీరబల్లి మండల ప్రజలు చెప్పుకుంటారు.

## ఆలయ అభివృద్ధికి కృషి

అనంతపురం గంగమ్మ తల్లి ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి బాటలో నడిపిస్తామని, జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూ అమ్మవారి దర్శనం కల్పిస్తామని, రాయలసీమలో అత్యంత ప్రసిద్ధిగాంచిన గంగమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాటు చేశామని, భక్తులకు త్రాగునీటిని మహిళలకు ప్రత్యేక మరుగుదొడ్లు, స్నానము గదులు, ఏర్పాటుకు చేసి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని వారు తెలియజేశారు.

మొదటి పేజీ తరువాయి

# 11న ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

కడప, మేజర్ న్యూస్: ఈ నెల 11న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు.శనివారం మధ్యాహ్నం కడప ఎయిర్ పోర్ట్, ఇడుపులపాయ ఎస్టేట్, పులివెందులలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్.ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ లతో కలిసి పరిశీలించారు. ముందుగా కడప ఎయిర్ పోర్ట్ నుండి ప్రారంభం అయిన ఏ.ఎస్.ఎల్. కాన్వాయ్ ప్రధాన రోడ్డు మార్గం ద్వారా.. కడప-వేంపల్లె మార్గం ద్వారా ఇడుపులపాయ చేరుకుని.. హెలీప్యాడ్, వైఎస్ఆర్ మెమోరియల్ పార్కు, గెస్ట్ హౌస్ లను పరిశీలించారు. అనంతరం ఈ.ఎస్.ఎల్. కాన్వాయ్ పులివెందుల చేరుకుని.. డా.వైఎస్ఆర్ మెడికల్ కళాశాల, జిజిహెచ్ లోని ఓపి, ఐపి, ఆపరేషన్ థియేటర్లు, ఎక్స్-రే, ఫార్మసీ బ్లాకులను, నర్సింగ్ కళాశాలను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పులివెందుల-కదిరి మార్గ మధ్యలో మైన్స్ వద్ద జిల్లాకే తలమానికంగా అధునాతన వసతులతో నిర్మించిన బనానా ఇంటిగ్రేటెడ్ ప్యాక్ హౌస్ (అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ, పులి వెందుల) ను పరిశీలించారు. అలాగే.. పులివెందుల పట్టణంలో రాష్ట్రానికే ఆదర్శంగా నిర్మించిన మినీ సెక్రెటేరియేట్ భవనాన్ని పరిశీలించారు. ఆ తర్వాత వైఎస్ఆర్ సర్కిల్, బోలే వార్డు, వైఎస్ జయమ్మ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, గాంధీ సర్కిల్, ఉలిమెళ్ళ లేక్ ఫ్రంట్, అక్కడే నూతనంగా నిర్మించిన ఆదిత్య బిర్లా గార్మెంట్ లిమిటెడ్ ఇండస్ట్రీని అలాగే.. అదే పరిసరాల్లో సంయూ గ్లాస్ ఇండస్ట్రీ సమీపంలో ఏర్పాటు చేసిన బాకరపురం హెలిప్యాడ్ లను జిల్లా కలెక్టర్ ఎస్పీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులంతా బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని, అలాగే త్రాగు నీటి కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కడప ఎయిర్ పోర్టు, పులివెందుల హెలిప్యాడ్, పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల వద్ద ప్రోటోకాల్ మేరకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, డిప్యూటీ చైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి, పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, పులివెందుల ఆర్డిఓ వెంకటేశం, వైద్య ఆరోగ్యశాఖ, ఏపీఎంఎస్ఐడిసి, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ శాఖల ఇంజనీర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో కమలాపురం

## నూతన ఆర్టీసీ బస్టాండ్, ముఖద్వారం ప్రారంభంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి

కమలాపురం మేజర్ న్యూస్: వైయస్సార్సీపి అధికారంలోకి వచ్చినప్పట నుంచి అభివృద్ధి బాటలో కమలాపురం ఉందని నూతనంగా కమలాపురంలో ఆర్టీసీ బస్టాండ్, కమలాపురం నగర పంచాయతీ ముఖద్వారం ప్రారంభోత్స వంలో కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జున రెడ్డిలు అన్నారు, కమలాపురం నగర పంచాయతీ వైస్ చైర్మన్ మారుజోల్ల శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ముఖద్వారం, అలాగే వైసీపీ పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ ను శనివారం ప్రారంభించారు, అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివృద్ధె ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని కమలాపురం అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించారని తెలిపారు, వైసిపి ప్రభుత్వం లోనే అన్ని విధాల అభివృద్ధి జరిగిందన్నారు, కమలాపురంలో ఆర్టీసీ బస్టాండ్ , అలాగే నగర పంచాయతీ ముఖద్వారం ప్రజల కలనెరవేరింది అన్నారు, అదేవిధంగా కమలాపురం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి అయ్యాయని రానున్న ఏడాదిన్నరలోగానే నిర్మాణ పనులు పూర్తయితాయని అన్నారు, గతంలో ఆరుసార్లు రాష్ట్ర విధులతో తమ ప్రభుత్వం టెండర్లు పిలిచినప్పటికీ ఏ ఒకరు ముందుకు రాలేదని దీంతో తాజాగా మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, కేంద్రమంత్రి గడ్కరీ దృష్టికి తీసుకెళ్లి ఫస్ట్ పేస్ లో ప్రాధాన్యతను కల్పించడం జరిగిందన్నారు, రాష్ట్ర వ్యాప్తంగా 11 పై ఓవర్ బ్రిడ్జిలు మంజూరు కాగా అందులో కమలాపురం బ్రిడ్జికి తొలి ప్రాధాన్యతను కల్పించడం



జరిగిందని, కమలాపురం ప్రజలకు శాశ్వత త్రాగునీటిని అందించేందుకు కోట్ల రూపాయలతో కొత్త పైప్ లైన్లు నిర్మాణం చేపట్టామని, ప్రతి వీధిలో సిసి రోడ్లో నిర్మాణం, పట్టణ ప్రధాన రోడ్డులో రూ, 8,05 కోట్లతో డివైడర్లు ఏర్పాటు. రూ 36 కోట్లతో డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు, కమలాపురం నుంచి బద్వేలు, పులివెందుల పట్టణాలకు బస్సు సర్వీసులను నడుపుతామన్నారు, కమలాపురం అభివృద్దె మా ధ్యేయం అన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉత్తమ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ రాజుపాలెం సుబ్బారెడ్డి, జెడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, ఆర్ వి ఎస్ ఆర్ లక్ష్మీనారాయణ రెడ్డి, పాట కౌన్సిలర్ నిఖిల్ రెడ్డి, సర్పంచులు రామసుబ్బారెడ్డి, నాగేందర్ రెడ్డి, మర్రి సుబ్బన్న, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఢిల్లీలో నమాజ్ చేస్తున్న వారి పైన కాలుతో తన్నిన ఎస్సై ను కఠినంగా శిక్షించాలి

## -ఆవాజ్ డిమాండ్ ఘటనను తీవ్రంగా ఖండించిన -ఆవాజ్




బద్వేలు మేజర్ న్యూస్:బద్వేలు స్థానిక ఆవాజ్ కమిటీ,కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది,అనంతరం ఆవాజ్ కమిటీ, కడప జిల్లా అధ్యక్షులు పి.చాంద్ భాష,బద్వేల్ ఆవాజ్ కమిటీ అధ్య క్షులు ఎస్,ఏ, సత్తార్,మాట్లాడుతూ నిన్నటి దినం దేశ రాజధాని న్యూఢిల్లీ లోని ఇంద్రలోక్ ప్రాంతంలో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు ముస్లిం సోదరులు నమాజ్ (ప్రార్థన)చేసుకొనుటకు మసీద్ వెళ్ళగా మస్జిద్ లోపల ముస్లిం సోదరులతో మసీద్ నిండినది,మిగతావారు నమాజ్ చేసుకొనుటకు మసీద్ బయట నమాజ్ చేస్తుంటే వారి పైన అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై బూటు కాళ్లతో తన్ని నమాజ్ చేస్తున్నా వారికి భయభ్రాంతులను గురి చేయడం జరిగింది. ఈ దేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంలో ప్రజలకు ప్రాణ,మాన, రక్షణగా ఉండవలసిన ఎస్సై ఉన్మాదిలా అత్యంత నిరంకుశంగా దాడి చేయడం సభ్య సమాజానికి సిగ్గుచేటు అన్నారు ఇలాంటి ఘటనలను భారతదేశ ప్రజలు,కులాలు మతాలు అతీతంగా ముక్తకంఠంతో ఖండించా లన్నారు.ఈ ఘటనకు పాల్పడిన ఎస్సైని కఠినంగాశిక్షించాలని ఆరు డిమాండ్ చేశారు,ఇలాంటి ఘటనలు జరగకుండా భారత ప్రధాని నరేంద్ర మోడీ,హెూంమంత్రి అమిత్ షా ,ఢిల్లీ ముఖ్యమంత్రి క్రేజీ వాల్ ఇలాంటి ఘటనలు జరగకుండా కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని వారన్నారు,ఈ సమా వేశంలో ఆవాజ్ నాయకులు ఎస్. ఖాజాగౌస్,కె.బి.రసూల్. ఎస్.రఫీ,ఎస్. జిలాని,ఎస్ .మాబు,ఎస్ .గౌస్, తదితరులు పాల్గొన్నారు

# పేదల సొంతింటి కలను నెరవేర్చిన సీఎం జగన్

## ప్రజల సుఖ సంతోషాలే ధ్యేయంగా జగన్ పాలన

## చెన్నముక్కపల్లెను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

## ఇంటి పట్టాల రిజిష్ట్రేషన్ పత్రాల పంపిణీలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి,మేజర్ న్యూస్: పేదల సొంతింటి కలను సీఎం జగన్ నెరవేర్చారని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శనివారంరాయచోటి మండలం లోని చెన్నముక్కపల్లె గ్రామంలో జరిగినఇంటి పట్టాల రిజిష్ట్రేషన్ పత్రాల పంపిణీలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, జెడ్ పి టిసి వెంకటేశ్వర రెడ్డి, ఏ పి ఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్,సర్పంచ్ మమత , ఎంపిటీసీలు ప్రభాకర్ రెడ్డి, రామచంద్రా రెడ్డి తదితర నాయకుల తో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న కాలనీలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. జగనన్న కాలనీలలో ఇళ్ల పట్టాలు పొందిన లబ్దిదారులకు, ఆ స్థలాలుపై సర్వహక్కులును ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ఉచితంగా పంపిణీ చేసిన ఇంటి స్థలాలపై మహిళలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ కూడా చేసి హక్కు పత్రాలును అందించడం జరుగు తొందన్నారు. నారాయణరెడ్డిపల్లె జగనన్న కాలనీలో 6050, చెన్నముక్కపల్లె కు 1000, శిబ్యాల కు 300, ఎగువ అబ్బావరం 300, వరిగ కు 400 పక్కా గృహాలు మంజూరు అయ్యాయన్నారు.మహిళలును అన్ని రంగాలలో జగన్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు.అమ్మఒడి, డ్వాక్రా రుణాల మాఫీ, చేదోడు,చేయూత తదితర ఎన్నో పథకాలను మహిళలకందించి వారి ఆర్థికాభివృద్దికి కృషి చేస్తోందన్నారు. పట్టణ అభివృద్ధి కళ్ళకు కట్టినట్లుగా కనపడుతోంది. 3 వ తరగతి నుంచి డిగ్రీ వరకు బాలికలకు ఒకే ప్రాంగణంలో విద్యా సౌకర్యాలు అందేలా ఏర్పాటు, నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి,4 అర్బన్ హెల్త్ సెంటర్లు తదితర ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.

**ఇప్పుడు ఓట్లు అడిగే వాళ్ళు కరోనా సమయంలో ఎక్కడికి పోయారో?**

కరోనా కష్ట కాలాలలో తాము ప్రజలకు తోడుగా నిలిచామన్నారు.కోవిడ్



ఆసుపత్రులలోకి వెళ్లి రోగులకు మనో ధైర్యాన్ని కల్పించామన్నారు.ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు కానీ, ఆక్సిజన్ సిలెండర్ల సరఫరా ను చేయించడం జరిగిందన్నారు. ఆనందయ్య మందును ఇంటింటా పంపిణీ చేయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎన్నికలు ఉన్నప్పుడు కాదు ఎన్నికలు లేనప్పుడు కూడా తాము ప్రజల కష్ట సుఖాలలో తోడుగా నిలుస్తామన్నారు.ఇప్పుడు ఓట్లు అడిగే వాళ్ళు కరోనా సమయంలో ఎక్కడికి పోయారని ఆయన ప్రశ్నించారు. మోడీ పొత్తు కోసం చంద్రబాబు ఢిల్లీ లో 48 గంటల నుండి నిరీక్షిస్తున్నారు కొత్త వాగ్దానాలుతో ప్రజలను చంద్రబాబు మభ్యపెట్టాలని చూస్తున్నాడన్నారు.

### సేవకుడిగా ఉండి మీ రుణం తీర్చుకుంటా

ప్రజల కష్ట సుఖాలలో మీ కుటుంబ సభ్యుడు వలే తోడుగా వుంటానన్నారు. ఊపిరి ఉన్నంతవరకు ప్రజల సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా పనిచేసి,ప్రజల రుణం తీర్చుకుంటానని, మరో మారు వైఎస్ జగన్ ను సీఎం ను చేయాలని కోరారు.

### పండుగలా ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

చెన్నముక్కపల్లె లో పండుగలా ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ జరిగింది. గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి జగన్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్ సిపి మదనపల్లె పరిశీలకులు హబీబుల్లా ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హారూన్, అన్నా సలీం, తిరుపాల్ నాయుడు, మాజీ కో ఆప్షన్ జాఫర్ అలీ ఖాన్, రఘునాథ రెడ్డి, సుబ్రహ్మణ్యం, హరినాథ రెడ్డి,వార్డు సభ్యుడు జిలాన్,సహన్ షా,కాలేష, సురేష్,శంకరయ్య,అప్పా తదితరులు పాల్గొన్నారు.

# జమ్మలమడుగులో సి ఆర్ పి ఎఫ్ దళాలు

## డీఎస్పీ ఆధ్వర్యంలో మార్చ్ పాస్ట్



జమ్మలమడుగు మేజర్ న్యూస్: ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పోలీసు బలగాలు సి ఆర్ పి ఎఫ్ బలగాలను దించారు ఈ ఎన్నికల పైన ఇలాంటి అవాంఛ నీయ సంఘ టనలు జరగ కుండా కేంద్ర బల రాలను పిలిపించి డిఎస్పి టీ డి యశ్వంత్ ఆధ్వర్యంలో మార్చ్ ఫాస్ట్ కార్య క్రమం నిర్వహిం చారు ఎన్ని కలను దృష్టిలో ఉంచుకొని జమ్మల మడుగు పట్టణంలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటన జరగ కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు బలగాలను పంపించారు ఈ కార్యక్ర మంలో భాగంగా శనివారం జమ్మల మడుగు పట్టణంలో పట్టణమంతా పోలీ సులతో ఎలాంటి సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందని పోలీ సులు ప్రజలకు తగిన సూచనలు ఇచ్చారు ఎలాంటి ఎవర్ని సంఘటన జరిగినా పోలీసులకు తెలియజేయాలని డి.ఎస్.పి తెలిపారు ప్రత్యేక బలగాలతో ఎలాంటి సమస్య అయినా పరిష్కరించేందుకు వీలుంటుందని డీఎస్పీ యశ్వంత్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రైన్ డిఎస్పి శ్రీకాంత్ అర్బన్ సీఐ కరుణాకర్ అర్బన్ ఎస్ఐ సుబ్బారావు పోలీస్ బలగాలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యం

## జై హిందుస్థాన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు తుమ్మల ఓంకార్



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్: ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా జై హిందుస్థాన్ పార్టీ పనిచేస్తుందని జై హిందుస్థాన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు తుమ్మల ఓంకార్ పేర్కొన్నారు. శనివారంపులివెందుల పట్టణంలోని పాత జూనియర్ కాలేజ్ సమీపంలో జై హిందుస్థాన్ పార్టీ కార్యాలయాన్ని జై హిందుస్థాన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు తుమ్మల ఓంకార్, రాష్ట్ర అధ్యక్షులు వంగల గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు నరేష్ రెడ్డిలు శనివారం కార్యాలయం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా పులి వెందులలో ప్రజాస్వామ్యం రక్షణ కరువైందని వారన్నారు. నాలుగున్నర సంవత్స రాల కాలంలో జగన్మోహన్ రెడ్డిరాష్ట్రంలో వందలాది ఆలయాలు పడ గొట్టడం జరుగుతున్నదని, దీనికి ప్రతిఫలంగాఈ ప్రభుత్వాన్ని మనందరం కలిసి పడగొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో నామరూపాలు లేకుండా పోతుందన్నారు. అంతకు ముందుగా రాష్ట్ర అధ్యక్షులు ఓంకార్ ను పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి పూల బొకేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, పులివెందుల పట్టణ అధ్యక్షులు, గంగాధర, తదితరులు పాల్గొన్నారు.

# జాతరలో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు



## చాందిని బండ్లు ఎత్తు తగ్గించి కట్టుకోవాలి

## లక్కిరెడ్డిపల్లి సీఐ జీవన్ గంగనాద్ బాబు

లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్ : రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామంలో ఈ నెల 11, 12 న జరగబోవు గంగమ్మ జాతర సందర్భంగా జాతరలో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని లక్కిరెడ్డిపల్లి సీఐ జీవన్ గంగనాద్ బాబు హెచ్చరించారు.ఈ సందర్భంగా శనివారం లక్కిరెడ్డిపల్లె ఎస్.ఐ విష్ణువర్ధన్ తో కలిసి గంగమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సి. ఐ మాట్లాడుతూ అమ్మవారికి చాందిని బండ్లు మొక్కుబడి ఉన్నవారు నిబంధనల మేరకు ఎత్తు తగ్గించి కట్టుకోవా లన్నారు. పోలీసుల అనుమతులు తీసుకోవాలన్నారు.గంగమ్మ జాతరలో అశ్లీల నృత్య ప్రదర్శనలు,రికార్డ్ డాన్సులు, మైకులు,సౌండ్ బాక్సు వంటివి ఏర్పాటు చేసి భక్తులను ఇబ్బందులకు గురి చేయకూడ దన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జాతరలో 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసామని, దొంగతనాలు,మద్యం విక్రయాలు,పేకాట వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు.ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, వాహన దారులు పోలీసులకు సహక రించాలని అన్నారు.జాయింట్ వీల్ యాజమాన్యం ఫిట్ నెస్ అనుమతులు తీసుకోవాలని,ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. సామాన్య భక్తులకు సులభతరంగా అమ్మవారి దర్శనం కల్పించేందుకు ఆలయం ముందు భాగం నుంచి బారికేడ్లను ఏర్పాటు చేసే ప్రక్రియను కూడా వేగ వంతం చేయాలని చైర్మన్ రెడ్డయ్య, మండల ఉపాధ్యక్షుడు సమర సింహారెడ్డి, రవీంద్ర రాజులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాంప్రసాద్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల విజయకేతనం





రాయచోటి,మేజర్ న్యూస్: అన్న మయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల, ఇంజ నీరింగ్ నాలుగవ సంవత్సరం మొదటి సెమిస్టర్ విద్యార్థినీ విద్యా ర్థులు, యూనివర్సిటీ విడుదల చేసిన ఫలి తాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి అత్యు త్తమ ఫలితాలు సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లా డుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూని కేషన్ ఇంజనీరింగ్ విభాగంలో వై. హర్షిత 84 శాతం తో మొదటి ర్యాంకు , కే.ధనుష్ 75.4 శాతం తో రెండవ ర్యాంకు మరియు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము నుంచి పార్వతి ప్రియ 88.25 శాతం తో మొదటి ర్యాంకు, సయిదా సుల్తానా సయ్యద్ 87.37శాతం తో రెండవ ర్యాంకు , ఇక్రా ఫిర్దోస్ 84.12శాతం తో మూడవ ర్యాంకు సాధించి యూని వర్సిటీ స్థాయిలో అగ్రగామిగా నిలిచారని తెలియజేశారు .ప్రతిభ కన పరిచిన విద్యార్థినీ విద్యార్థులను మరియు ఫలితాల సాధనలో భాగమైన అధ్యా పకులను అభినందిస్తూ, ,ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి శుభహాన్ , ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగాధిపతి కార్తికేయన్ మరియు అధ్యాపకులు అభినందించారు.

# నేటి కార్యకర్తల సమావేశానికి హాజరుకండి : ఎంపీపీ



వీర బల్లి, మేజర్ న్యూస్: వీరబల్లి నేడు మండల కేంద్రం లోని ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 9 గంటల 30 నిమిషాలకు జరగబోయే వైసీపీ కార్యకర్తల సమావేశానికి రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, రాజ్యసభ ఎంపీ మేడ రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమ ర్నాథ్ రెడ్డి లు హాజరై కార్యకర్తలకు దశ నిర్దేశం చేస్తారని, మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్ర నాథ్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన కార్యాల యంలో విలేకరులతో మాట్లాడుతూ మండలం లోని 12 గ్రామ పంచా యతీ లకు సంబంధించిన వైసీపీ సర్పం చులు ఎంపీటీసీలు , వైసిపి నాయ కులు, గృహ సారథులు, వాలంటీర్లు, హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని తెలిపారు.

## వేదవ్యాస డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

### అభినందించిన కరస్పాండెంట్ ఎల్.నాగేశ్వరరెడ్డి



ప్రొద్దుటూరు అర్బన్, మేజర్‌న్యూస్ స్థానిక పట్టణం నెహ్రూరోడ్డులోని వేదవ్యాస డిగ్రీ కళాశాల విద్యార్థులు పరీక్షా ఫలితాల్లో మరో సారి సత్తా చాటారు. డిగ్రీ సెమిస్టర్ట్ ఫలితాల్లో ఆరు మంది విద్యార్థులు 10కి10 జీపీఏ సాధించి శభాష్ అనిపించారు. మొదటి సెమిస్టర్ బీఎస్సీ - కంప్యూటర్ సైన్స్ విభాగంలో బి.ప్రణీత, జి.గౌస్‌బీ, కె.ఆదిత్య వర్ధన్, ఎస్.సాజిద్ హుస్సేన్, వి.మన్విత రెడ్డి, కెఎస్ సాజిదా రెహమానిలు 10కి10 జీపీఏ సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎల్.నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. బీకాం విభాగంలో సోనియా 9.5, మూడో సెమిస్టర్ ఎంపీసీఎస్ విభాగంలో ఎ.నాగసుష్మిత 9.51, ఎం. మీనా 9.32, ఎస్.చాంద్‌బీ 9.12, ఎంఎస్‌సీఎస్ విభాగంలో కె.అనూష 8.90, జి.జ్యోతి స్వరూప్ 8.84, బీకాం విభాగంలో ఎస్.అతిఫా భాను 8.83, కె. వినీత 8.64, ఐదో సెమిస్టర్ ఎంపిసీఎస్ విభాగంలో కె.మౌనిక 9.11, పి.లలిత9.04,ఎంఎస్‌సీఎస్ విభాగంలో బి.చంద్రిక 9.14, బి.శ్రీ దీక్షిత 8.74, బీకాం విభాగంలో సి. శ్రీదేవి 8.62, సి.ధరణి 8.50 జీపీఏ సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామలక్ష్మిరెడ్డి, నాగరాజు, అద్యాపకులు, తదితరులు అభినందించారు.

## లేపాక్షి డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ భారత్




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: లేపాక్షి డిగ్రీ కళాశాల వారు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ ప్రోగ్రాంలో మొదటి రోజు శనివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గోపవరం గ్రామ పంచాయతీలోని కాల్వకట్ట ప్రాంతాన్ని విద్యార్థిని విద్యార్థులు యూనిట్ ఐపిఓ ఆర్. నాగభూషణ శర్మ ఆధ్వర్యంలో శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆర్. రామచంద్రారెడ్డి , కరస్పాండెంట్ జి.వి. రాఘవరెడ్డి, ఆఫీస్ సూపరింటెండెంట్ బి. ప్రభాకర రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్




మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు లోని వనిపెంట రోడ్డులో ఉన్నటువంటి శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ ప్రోగ్రాంలో మొదటి రోజున " స్వచ్ఛ భారత్ " కార్యక్రమాన్ని మైదుకూరు మున్సిపల్ పరిధిలోని నిమ్మకాయల గొల్లపల్లె గ్రామం నందు స్వచ్ఛభారత్ కార్యక్రమం విద్యార్థులచే ఎంపీపీ స్కూల్ నందు గుడి ప్రాంగణం నందు ఊరిలో కార్యక్రమం చేపట్టడం జరిగింది. జరగబోయేటువంటి కార్యక్రమానికి350 మొక్కలు ముందుగానే సేకరించి ప్రతి ఇంటికి ఒక మొక్క ఇవ్వాలని ఉద్దేశంతో పర్యావరణాన్ని పరి రక్షించే విధంగా మొక్కలు నాటాలని గొల్లపల్లి గ్రామంలో శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్‌లో ప్రతి కార్యక్రమంలోనూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వాటి వల్ల ఎటువంటి రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని మన ఇంటి ముందు ఉన్న ప్రతి చెత్త హానికరాన్ని తెచ్చి పెడతాయని ఇంటిని శుభ్రపరచుకున్నట్టే మన పరిసర ప్రాంతాలను శుభ్రపరుచుకోవాలని తెలిపారు.

## గండి అంజన్న సేవలో విద్యార్థులు



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఇడుపులపాయలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు శనివారం గండి వీరాంజనేయ స్వామి సేవలో పాల్గొన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గండి దేవస్థానం నలువైపులా ఉన్న పొలతల నిత్యపూజ స్వామి తదితర దేవస్థానాలను దర్శించుకున్న భక్తులు తిరుగు ప్రయాణంలో గండి వీరాంజనేయ స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవలు అందించాలని ఇఓ ముకుందరెడ్డి కోరిక మేరకు ఏర్పాటు చేశామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఏఓ రామభూపాల్ రెడ్డి, ఎఫ్ఓ కోటేశ్వరి, క్యాంపెన్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రెడ్డి సూచనల ప్రకారం భక్తులకు అవసరమ్మైన అన్ని సహాయ సహకారాలు అందిచామన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించనున్న సిఎం

పులివెందుల మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మదుగా పులివెందులలో పలు అభివృద్ధి పనులు ప్రారంభానికి సిద్ధం కావడం జరిగిందని వాటిని ఈనెల 11 వ తారీకు ప్రారంభించనున్న నేపథ్యంలో పులివెందుల ముఖ్యమంత్రి పర్యటన నిర్వహిస్తారు.

ముఖ్యమంత్రి ప్రారంభించబోవు కార్యక్రమ వివరాలు :

ఉదయం 9.00 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి పులి వెందుల చేరుకుంటారు. ముందుగా డాక్టర్ వైఎస్సార్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ప్రారంభిస్తారు, తర్వాత బనాన ఇంటిగ్రేటెడ్ ప్యాక్ హౌస్ ప్రారంభిస్తారు, అక్కడి నుంచి బయలుదేరి డాక్టర్ వైఎస్సార్ మినీ సెక్రటేరియట్ కాంప్లెక్‌కు చేరుకుని ప్రారంభిస్తారు, అనంతరం డాక్టర్ వైఎస్సార్ జంక్షన్‌కు చేరుకుని ప్రారంభిస్తారు, అక్కడే సెంట్రల్ బౌల్ వార్డ్ ప్రారంభించిన తర్వాత వైఎస్ జయమ్మ షాపింగ్ కాంప్లెక్స్‌కు చేరుకుని ప్రారంభిస్తారు, అక్కడి నుంచి గాంధీ జంక్షన్‌కు చేరుకుని ప్రారంభించిన అనంతరం డాక్టర్ వైఎస్సార్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ వద్దకు చేరుకుని ప్రారంభిస్తారు, తర్వాత ఆదిత్యా బిర్లా యూనిట్‌కు చేరుకుని ఫేజ్ 1 ప్రారంభోత్సవంలో పాల్గొంటారు, అక్కడి నుంచి బయలుదేరి సంయూ గ్లాస్ వద్దకు చేరుకుని, అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం ఇడుపులపాయ చేరుకుంటారు, వైఎస్సార్ మెమోరియల్ పార్కు ప్రారంభోత్సవంలో పాల్గొంటారు, అనంతరం వైఎస్సార్ ఎస్టేట్‌లోని గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు, అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం తాడేపల్లి చేరుకుంటారు.

## రాష్ట్రానికి బిజెపి తీరని ద్రోహం చేసింది

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాస్ రెడ్డి



పులివెందుల, అర్బన్ మేజర్‌న్యూస్: మోడీ ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధర రూ 100 తగ్గించడం ఎన్నికల స్టంట్ అని ఇది తాత్కాలికమే అని ఎన్నికలకు ముందు బెత్తెడు తగ్గించడం,ఎన్నికలు అయిపోయిన వెంటనే బారెడు పెంచడం బిజెపికి అలవాటుగా మారిందని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇన్‌చార్జ్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పులి వెందుల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో గ్యాస్ ధర తగ్గిస్తామని, కాంగ్రెస్‌ను రాష్ట్రంలో గెలిపించాలని కోరారు. రాష్ట్రానికి బిజెపి తీరని ద్రోహం చేసింది అన్నారు.రాష్ట్ర ద్రోహి అయినటు వంటి బిజెపితో పొత్తుకోసం టిడిపి, జనసేన, వైకాపా ప్రాకులాడాడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. వైకాపా, టిడిపి, జనసేన పార్టీలు బిజెపికి బానిస పార్టీలు అని పేర్కొన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో పేద మధ్యతరగతి ప్రజలకు అనుకూలమైన కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే



ప్రొద్దుటూరు అర్బన్, మేజర్‌న్యూస్: స్థానిక పట్టణంలో శనివారం ఉదయం పురపాలక కార్యాలయంలో శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో 27 మందికి 35 లక్షల విలువ గల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మున్సిపల్ ఛైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగ రాజు చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్స్, కోఆప్షన్ మెంబెర్స్, వైఎస్ఆర్‌సిపి నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ మహిళలను సన్మానించిన రోటరీ క్లబ్, పోరెడ్డి ఫౌండేషన్



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పోరెడ్డి సుజాత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి సౌజన్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన విభిన్న రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న నలుగురు ఆదర్శ మహిళలను ఘనంగా సన్మానించారు. మానవతా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ రిటైర్డ్ ప్రిన్సిపల్ వంకదారు కళావతి, ఆదర్శ గృహిణి జోగిరెడ్డి లక్ష్మీదేవి, మహిళా దర్జీ గిడ్డంగి షబానా మహబూబ్ బి, రోటరీ ఐ హాస్పిటల్ స్వీపర్ గడ్డం మార్తమ్మలను ముఖ్యఅతిథిగా హాజరైన పోరెడ్డి సుజాత ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ పోరెడ్డి నరసింహారెడ్డి కుమారుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి అభినందించి వారి సేవలను ఇంకా సమాజానికి అందించాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు వారిని సత్కరించే అవకాశాన్ని పోరెడ్డి సుజాత ఫౌండేషన్ కల్పించినందుకు రోటరీ క్లబ్ వారికి, సన్మాన గ్రహీతలకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎస్ రాంప్రసాద్ రెడ్డి కార్యదర్శి గజ్జల వెంకటేశ్వర రెడ్డి, కోశాధికారి టీ బాల సూర్యరావు, రోటరీ ట్రస్ట్ ప్రెసిడెంట్ కోట శివకుమార్, 24 25 సంవత్సరం ఎలెక్టెడ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సాధు గోపాలకృష్ణ, పి డి జి ముత్యాల ప్రభు, బి జాకీర్ అహ్మద్, దొంతు బాలాజీ, ఎం సూర్యనారాయణ రెడ్డి, మన ప్రజా సేవా సమితి అధ్యక్షులు ఆయూబ్ ఖాన్, కమ్మర మల్లికార్జున, తాజ్ ఎలక్ట్రికల్స్ మహబూబ్ బాషా, ఇన్నర్ వీల్ కుటుంబ సభ్యులు, మిడ్ టౌన్ రోటరీ క్లబ్ కుటుంబ సభ్యులు, మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనార్టీ విద్యార్థులకు నేరుగా అడ్మిషన్లు

### ప్రిన్సిపాల్ సుగుణమ్మ

వేంపల్లె, మేజర్‌న్యూస్: ఏపి గురుకుల పాఠశాలలో చేరేందుకు మైనారిటీ విద్యార్థులు నేరుగా అడ్మిషన్లు పొందవచ్చని ప్రిన్సిపాల్ సుగుణమ్మ తెలిపారు. శనివారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు బాలికల కోసం వేంపల్లె, బాలుర కోసం కడపలోని రామాంజనేయపురం గురుకుల పాఠశాలలో నేరుగా అడ్మిషన్లు పొందగలరన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు కామన్ ఎంట్రెన్స్ రాత పరీక్షలు ఉంటాయని చెప్పారు. ఈనెల ఆఖరులోపు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 25న కామన్ ఎంట్రెన్స్ పరిక్షలు ఉండనున్నట్లు ఆమె వెల్లడించారు. మరిన్ని సమాచారం మేరకు ఏపి గురుకుల పాఠశాలను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సోషియల్ మీడియా సైనికుడిని కోల్పోయాం

### శ్రద్ధాంజలి ఘటించిన శ్రీకాంత్ రెడ్డి, సజ్జల భార్గవ్ రెడ్డి



రాయచోటి,మేజర్ న్యూస్: మలసాని భరత్ మృతితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషియల్ మీడియా సైనికుడిని కోల్పోయిందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి రాష్ట్ర సోషియల్ మీడియా కన్వీనర్ సజ్జల భార్గవ్ రెడ్డి లు పేర్కొన్నారు. వైఎస్ఆర్ సిపి సోషియల్ మీడియా జిల్లా కో కన్వీనర్ మలసాని భరత్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శనివారం గాలి వీడు మండలం అరవీడు కస్పా లో భరత్ కుటుంభ సభ్యులను స్థానిక నాయ కులు, సోషియల్ మీడియా వాలంటీర్లతో కలసి శ్రీకాంత్ రెడ్డి, భార్గవ్ రెడ్డిలు పరామర్శించారు.అతని మృతిపట్ల సంతాపం తెలిపి, వారి కుటుం బానికి తోడుగా ,అండగా ఉంటామన్నారు.భరత్ చిత్రపటం వద్ద, సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించి, జోహార్ భరత్ ,అమర్ రహే భరత్ అంటూ నివాళులు అర్పించారు. మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గుమ్మా అమరనాద రెడ్డి, మైనారిటీ యువనాయకుడు ఎస్ కె నిజాముద్దీన్, జిల్లా సోషియల్ కన్వీనర్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం

### మేము సిద్ధం -మా బూత్ సిద్ధం కార్యక్రమంలో వైకాపా నాయకులు



పులివెందుల మేజర్ న్యూస్: పేద ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తున్న జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకొని ఎందుకు ప్రతి ఒక్కరూ కలసికట్టుగా పనిచేయాలని శనివారం జే సి ఎస్ కన్వీనర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించిన మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమంలో వైకాపా నాయకులు పేర్కొన్నారు. వాటిలో భాగంగా పులివెందుల పట్టణ పరిధిలోని ఎస్. బి. ఐ కాలనీ, పెద్ద కొండప్ప కాలనీ సచివాలయం సంబం దించిన 85,86,88,89,90,91,92,93 బూత్ కమిటీ ల సమావేశం జరిగింది. మళ్ళీ జగనన్న ను ముఖ్య మంత్రి చేయాలనీ ప్రతి ఓటరను కలుస్తా మని, జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పథకాలను వివరిస్తామని బూత్ కమిటీ సభ్యులు చెప్పడం జరిగింది. ముఖ్య అతిధిగా మున్సిపల్ ఇంచార్జి వై.ఎస్. మనోహర్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ రసూల్, వైస్ చైర్మన్ హాఫీజ్, జె. సి. ఎస్ ఇంచార్జిలు చంద్రమౌళి, కిషోర్, కౌన్సిలర్లు, కోడిరమణ, లక్ష్మీభార్గవి, ఖాదర్, కో ఆప్షన్ చంద్రమౌళి, నాయ కులు మధు, నరసారెడ్డి, లక్ష్మి నారాయణ రెడ్డి, ప్రదీప్,కనక,వీణా, రాజేష్ నాయుడు, రమేష్, శ్రీరామ్, సోముడు, రాజు, రాయుడు, అరవింద్, పెద్ద మాబు, తదితరులు పాల్గొన్నారు.

# తొలగించిన చోటే అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తాం

## ప్రజా సంఘాలకు హామీ ఇచ్చిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి,మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నెలలోపే అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన స్థానంలోనే తిరిగి ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం పార్టీ రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి ప్రజా సంఘాలకు హామీ ఇచ్చారు. రాయచోటి తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ప్రజా సంఘాలు ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజా సంఘాలు సంవత్సర క్రితం రాయచోటి ఎమ్మార్వో కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసుకున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించినందుకు నిరసనగా శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిపారు. ఈ సమావేశానికి గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి విశ్వనాథ నాయక్ అధ్యక్షత వహించారు .రౌండ్ టేబుల్ సమావేశంలో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ఒక నెలలోపులే ఎక్కడైతే ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించారో అక్కడే ఏర్పాటు చేస్తామని ప్రజాసంఘాల నాయకులకు హామీ ఇచ్చారు. రాయచోటి పట్టణంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఎక్కడ చూసినా ఎవరెవరివో విగ్రహాలు పెడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి ఎమ్మార్వో ఆఫీస్ లో దాచిపెట్టడం సిగ్గుచేటని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మొదటి ప్రాధాన్యతగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రజాసంఘాలు కోరిన చోటనే ఏర్పాటు చేయడమే గాక అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ప్రజాసంఘాలకు ప్రత్యేకంగా ధర్నా చౌక్ ఏర్పాటు చేయిస్తామని ప్రజాసంఘాలు ఎప్పుడూ కూడా ప్రజా సమస్యలనే ముందుకు



తెస్తాయని వారి సొంత ప్రయోజనం కోసం డిమాండ్ చేయరని అన్నారు. కార్యక్రమంలో.. సిఐటియు జిల్లా కార్యదర్శి రామానుజులు, ఏఐటీయూసీ సాంబ, పౌర హక్కుల సంఘం న్యాయవాది రవిశంకర్, బీసీ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగాముని సిపిఐ ఎంఎల్ మావులూరి విశ్వనాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, వడ్డెర విద్యావంతుల వేదిక మారుతి శంకర్ రెడ్డయ్య, లంబాడా సంఘం జాతీయ నాయకులు శంకర్ నాయక్,రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి,రజక సంఘం నాయకులు రమేష్ రమణ, బీఎస్పీ అధ్యక్షులు నాగార్జున, జనసేన నాయకులు రామా శ్రీనివాసులు,దళిత బహుజన ఫ్రంట్ జగన్, ఎమ్మార్పీఎస్ నాయకులు గుంటిమడుగు ఆనంద్, గిరిజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర నాయక్, దళిత బహుజన ఫ్రంట్ రెడ్డన్న కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బీసీ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలకు మహర్దశ..



రైల్వే కోడూరు ,మేజర్ న్యూస్: రైల్వే కోడూరు మండలంలోని ఓబునపల్లి ఎర్రమెట్ట కాలనీ వద్ద ఎనిమిది లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డును రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరితో సిమెంట్ రోడ్డుకు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి గ్రామ పంచాయతీలోనూ మట్టి రోడ్లు లేకుండా సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అన్ని మండలాలలో దాదాపు సిమెంటు రోడ్డులను వేశామని అన్నారు. అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పనిచేస్తు న్నామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా రైల్వేకోడూరు మండలం లోని రాఘవ రాజాపురం పంచాయతీ పరిధిలో ఉన్న సచివాలయాన్ని, అంగ న్వాడి కేంద్రాన్ని లంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజ రెడ్డి, ఉపసర్పంచ్ తోట శివ సాయి, డాక్టర్ నాగలక్ష్మి, శివారెడ్డి , రమణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తో పాటు వైసీపీకి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు..

## ఆర్టిఐ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చంద్రకళా రెడ్డికి ఘనసన్మానం



మదనపల్లె,మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని జాతీయ ఫోరం ఫర్ ఆర్టిఐ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నడి మింటి చంద్రకళారెడ్డిని ఆ సంఘం ప్రతినిధులు శనివారం శాలువా పుష్ప గుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.జాతీయ రాష్ట్ర స్థాయిలో మహిళా సమస్యలను తెలుసుకొని పరిష్కరించడంలో ముందు కుంటున్న రాష్ట్ర మహిళా నేత చంద్రకళా రెడ్డిని సన్మానించడం ఆనందంగా ఉందని తెలిపారు.చంద్రకళా రెడ్డి మాట్లాడుతూ మహిళలు వారి సమస్యలను పరిష్క రించుకునే శక్తి సామర్థ్యాలు కలిగి ఉండాలని వేరొకరిపై ఆధారపడి ఉండకూడ దన్నారు. అంతేకాకుండా మహిళా హక్కుల గురించి మానవ హక్కుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అప్పుడే మహిళకు సంఘంలో విలువ ఉంటుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ హరి ప్రసాద్ రెడ్డి ఫోరం ఫర్ సంఘం జాతీయ అధ్యక్షులు చంద్రమోహన్,హైకోర్టు న్యాయవాది మల్లా సత్యనారాయణ,లీగల్ అడ్వైజర్ ముని బాబు,ఫోరం ఆర్టిఐ ప్రతినిధులు బాబు రాజేంద్రప్రసాద్, మురళి,సుబ్రహ్మణ్యం, సుధారాణి,నాగిని, అలివేలమ్మ, సుభాషిని సంస్థ ప్రతినిధులు, మేధావులు, న్యాయవాదులు, పలువురు ప్రముఖులు స్వచ్ఛంద సంస్థ సేవ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్యాస్ ధర తగ్గించడం ఎన్నికల స్టంట్

## - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్:వంట గ్యాస్ సిలిండర్ ధర రూ.100లు తగ్గించడం బిజెపి ఎన్నికల స్టంట్ నని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు వంట గ్యాస్ సిలిండర్ ధర బెత్తెడు తగ్గించడం, ఎన్నికల అనంతరం బారెడు పెంచడం మోడీ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. ఇది మోడీ కనికట్టు అని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర బ్యారెల్ 80 డాలర్లు ఉన్నప్పటికీ పెట్రోల్, డీజల్, వంటగ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉండడం గమనార్హమన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర బ్యారెల్ 140 డాలర్లు ఉండగా, పెట్రోల్ రూ. 70, డీజల్ రూ.50 లీటరుకు ఉండిందన్నారు. అలాగే వంట గ్యాస్ సిలిండర్ ధర రూ.410 లకు సరఫరా చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వంటగ్యాస్ సిలిండర్ రూ.500లకే సరఫరా చేస్తుందన్నారు. అంతేకాకుండా రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన బిజెపితో ప్రాంతీయ పార్టీలైన టిడిపి, జనసేనలు పొత్తు పెట్టుకోవడం, బిజెపి ప్రాపకం కోసం వైకాపా ప్రాకులాడడం సిగ్గు చేటన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ పార్టీలను ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దృవకుమార్ రెడ్డి, రామకృష్ణ, నరసింహారెడ్డి, ఉత్తన్న, సుబ్బరాయుడు, వినయ్, బద్రీ, అమర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మహాశివుడు ఊరేగింపు...



ములకలచెరువు ,మేజర్ న్యూస్:తంబళ్లపల్లె సమీపంలోని మల్లయ్య కొండలో మహాశివరాత్రి సందర్భ ంగా శుక్రవారం రాత్రి మహా శివుని కళ్యాణోత్సవం తో పాటు ఊరేగింపు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున కళ్యాణ కట్టలో వేలాది మంది భక్తుల శివనామ స్మరణ మధ్య ప్రధాన అర్చకులు స్వామి వారి కల్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. స్వామివారి ఊరేగింపులో మల్లయ్య దారుల నృత్య ప్రదర్శన, ప్రత్యేక మంగళ వాయిద్యాలు, భక్తుల శివనామస్మరణ లతో ఊరేగింపు జరిగింది. సంతాన ప్రాప్తి కోసం మహిళలు స్వామివారి ముందు సాష్టాంగ ప్రమాణం చేసి మొక్కులు మొక్కుకున్నారు. వేలాదిమంది తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కొండపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ములకలచెరువు శిక్షణ డిఎస్పి ప్రదీప్, సీఐ తమ్మిశెట్టి మధు, ఎస్సైలు తిప్పే స్వామి, రవీంద్ర, శివకుమార్ నేతృత్వంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రేనాటి చూపు కాంగ్రెస్ వైపు.!

## ప్రజలకు చేరువుగా ఆడంబరాలకు దూరంగా

## కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆదేశిస్తే.. రాజంపేట నుండి పోటీకి సిద్ధం.!

## రాజంపేట అభివృద్దే నా లక్ష్యం

## యువతలో మంచి పట్టున్న నాయకుడిగా గుర్తింపు

రాజంపేట మేజర్ న్యూస్ : పేద ప్రజల యువ నాయకుడిగా మంచి గుర్తింపు.. బలహీనవర్గాల ప్రజలతో పాటు యువతలో ప్రజలలో పట్టు... రాజంపేట నియోజకవర్గంతో దశాబ్దాల అనుబంధంతో 2019 మున్సిపల్ ఎన్నికల్లో 27వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి అధికార, ప్రతిపక్ష నేతలకు దీటుగా నిలబడి విజయం సాధించిన రేనాటి రాఘవేంద్ర వర్మ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే రాజంపేట నియోజక వర్గం నుండి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒకవైపు కౌన్సిలర్ గా ప్రజలకు అందుబాటులో ఉంటూనే మరోవైపు ప్రజా సేవకుడిగా... బలహీన వర్గాల వారికి, యువతకు ఆశాజ్యోతిగా... రాజంపేట నియోజకవర్గంలో మంచిపట్టున్న యువ నాయకుడు రేనాటి రాఘవేంద్ర వర్మ అని చెప్పడంలో సందేహం లేదు. చదువుకునే రోజుల్లోనే విద్యార్థి సంఘం నాయకుడుగా పనిచేసిన అనుభవంతో పాటు కాంగ్రెస్ పార్టీలో కూడా చురుకైన నాయకుడిగా పనిచేసిన గుర్తింపు ఉందని తెలుస్తోంది. ఇటువంటి నేపాధ్యంలో రానున్న 2024 ఎన్నికల్లో రాజంపేట నుండి పోటీ చేసేందుకు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. రెండు వర్గాలనే ప్రభావితం చేసే రాజంపేట నియోజకవర్గంలో ఈసారి జరిగే సార్వత్రిక ఎన్నికల బరిలో క్షత్రియ వర్గం కూడా పోటీ చేసేందుకు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే టిడిపి తరపున పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు, జనసేన తరపున వెల్లటూరు శ్రీనివాసరాజు, కాంగ్రెస్ పార్టీ తరపున రేనాటి రాఘవేంద్ర వర్మ టికెట్ రేసులో ఉన్నారు. రాజంపేట నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ తరపున రేనాటి రాఘవేంద్ర వర్మ పోటీ చేస్తున్నట్లు ఆయన అనుచరులు పేర్కొన్నారు. ముఖ్యంగా రాజంపేట నియోజకవర్గంతో దశాబ్దాల అనుబంధం సామాన్య కుటుంబంలో జన్మించిన రాఘవేంద్ర వర్మ కు ప్రజాసేవ చేయాలన్నదే ఆయన లక్ష్యం. గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడమే కాకుండా... సామాజికసేవా కార్యక్రమాల ద్వారా బలమైన నేతగా అధిష్టాన వర్గం వద్ద మంచి మార్కులు సాధించారని తెలుస్తోంది. యువ నాయకుడు గానే కాకుండా ... అనేక సామాజిక సేవ కార్యక్రమాల ద్వారా రాఘవేంద్ర వర్మ కు ప్రజలతో చెరగని బంధాన్ని ఏర్పరచుకున్నారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో బలమైన అభ్యర్థిగా రేనాటి..



రాజం పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ ఆశిస్తున్న నేతలలో రేనాటి రాఘవేంద్ర వర్మ బలమైన అభ్యర్థి. క్షత్రియ వర్గానికి చెంది ఉండటంతో అన్ని సామాజిక వర్గాల లోనూ విస్తృతమైన బంధుగణం ఉంది. 2012లో రాజంపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గాను, 2014లో వైఎస్ఆర్సిపి అసెంబ్లీ యూత్ వింగ్ ఇన్చార్జిగా పని చేయడం తో ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్నట్లు తెలుస్తోంది. అంతే కాకుండా యువ నాయకుడిగా అన్ని కులాలతో, మతాలతో రేనాటికి గత 20 సంవత్సరాలకు పైగా మమేకమై ఉన్నారు. గ్రూపులకు అతీతంగా పార్టీలోని ప్రతి ఒక్క నాయకునితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. కరోనా సమయంలో అందించిన సేవలు ప్రజలలో ఆయనపై ఎంతో గౌరవం పెంచాయి. కులం, మతం, ప్రాంతం లేకుండా అందరినీ కలుపుకుపోయే వ్యక్తిగా రేనాటికి మంచి గుర్తింపు ఉన్నట్లు తెలుస్తోంది.రాజంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ సాంప్రదాయ ఓటుతో పాటు బలహీన వర్గాల ఓటు బ్యాంకు కలిస్తే విజయం నల్లేరుపై నడక కావడంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రేనాటి రాఘవేంద్ర వర్మ ను అభ్యర్థిగా దింపుతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలోనే స్థానికుడు, వివాద రహితుడైన పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. రాజంపేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో వ్యక్తిగతంగా మంచిపట్టున్న ప్రముఖులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కౌన్సిలర్ గా, బలహీనవర్గాల నేతగా అందరివాడనే గుర్తింపు ఉన్న రేనాటి రాఘవేంద్ర వర్మ ను రాజంపేట నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ రేసులో బలమైన అభ్యర్థిగా దూసుకుపోతున్నారు. టికెట్ ఆయనకే దక్కుతుందంటూ ఆయన అనుచరులు, బలహీన వర్గాల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### పార్టీ ఆదేశిస్తే రాజంపేట నుండి పోటీ చేస్తా..

రాజంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం రానున్న 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే క్రమశిక్షణ గల పార్టీ అనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. అటువంటి పార్టీలో రానున్న ఎన్నికల్లో పోటీ చేయాలన్నదే నా లక్ష్యం అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత సంబంధాలు ఉన్న తనకు పార్టీ నిర్ణయమే శిరోధార్యమన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన వేంపల్లి మల్లయ్య కొండ - స్వామివారిని దర్శించుకున్న సర్పంచ్ చలపతి,ఎన్నారై మాధవరెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : శివ నామస్మరణతో శివాలయాలు మార్మోగాయి. మదనపల్లి రూరల్ మండలం,వేంపల్లె గ్రామపంచాయతీలోని మల్లయ్య కొండపై వెలిసి ఉన్న శివాలయం వద్ద శనివారం అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు జరిగాయి.స్వామివారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు మల్లయ్య కొండకు వాహనాలు,ట్రాక్టర్లు,ద్విచక్ర వాహనాలు, కాలి నడకన తరలి వెళ్లారు. ఆలయం వెనుక భాగాన ఉన్న కోనేరు వద్ద పలువురు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చు కున్నారు. కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి,ఎన్నారై మాధవరెడ్డి,బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్, రియల్టార్ రాజారెడ్డిలు స్వామివారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,ఆలయ కమిటీ నిర్వహికులు సర్పంచ్ చలపతిను శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. కొండకు వచ్చిన భక్తులకు పలువురు దాతలు అన్నదానం నిర్వహించారు.ప్రతి ఏటా మహాశివ రాత్రి మరుసటి రోజున ఈ ఆలయం వద్ద అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.వేలాది మంది భక్తులు తరలిరావడంతో ఆలయ కమిటీ నిర్వాహకులు పలు సౌకర్యాలు కల్పించారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి వాహనాలను ప్రత్యేకంగా పార్కింగ్ చేసి ట్రాఫికును అరికట్టారు. ఎంతో మహిమ గల ఈ ఆలయం వద్ద పూజలు నిర్వహిస్తే అంతా మంచి జరుగుతుందన్న నమ్మకం ఈ ప్రాంత ప్రజల్లో ఉంది.దీంతో శనివారం జరిగిన మహాశివరాత్రి పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి.

## శివనామస్మరణతో మారుమ్రోగిన నిత్య పూజ కోన

### శుక్రవారం రాత్రి మూల విరాట్ విగ్రహాల ఊరేగింపు

### భక్తుల కోలాహలం



సిద్దవటం మేజర్ న్యూస్: సిద్ధవటం మండలం వంతాటి పల్లె గ్రామపంచాయతీలో వెలిసిన నిత్య పూజ కోనలో శుక్రవారం శివపార్వతుల కళ్యాణం అనంతరం రాత్రి 8 గంటల నుండి శివపార్వతుల మూల విరాట్ విగ్రహాలను డప్పు వాయిద్యాలతో ఊరేగింపు చేశారు పెద్ద శివ భక్తులు పాల్గొన్నారు ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషితో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా స్వామివారి దర్శనం అయ్యే విధంగా కడప జిల్లా ఎస్పీ గారి ఆదేశాల ప్రకారం ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి గట్టి చర్యలు తీసుకున్నామని తెలియజేశారు ఆలయ చైర్మన్ కొండారెడ్డి మాట్లాడుతూ ఉత్సవాల్లో పాల్గొన్న అన్ని శాఖల అధికారులకు మరియు పోలీస్ సిబ్బందికి వైద్య సిబ్బందికి, ఫారెస్ట్ శాఖ సిబ్బందికి, అన్ని శాఖల సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక మండల ఎస్సై పెద్ద ఓబన్న స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## శివశంకర్ ను పరామర్శించిన శివప్రసాద్ నాయుడు



రాయచోటి ,మేజర్ న్యూస్: రాయచోటి రూరల్ పరిధిలోని మాధవరం గ్రామం మద్దెల కుంటలో ప్రమాదవశాత్తు కింద పడటం లో కాలు చెయ్యి విరిగి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాయచోటి ప్రధాన కార్యదర్శి కుర్రపోతుల శివశంకర్ ను బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు అలియాస్ గుట్ట బాబు పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆ దేవుని ప్రార్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పుల్లగూర రామంజులు, రూరల్ పార్టీ అధ్యక్షులు ఓదేటి జగన్ టిడిపి రూరల్ మండల క్లస్టర్ ఇంచార్జ్ మహదేవపల్లి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అన్నదానం చేయడం అదృష్టం



సిద్ధవటం, మేజర్ న్యూస్: సిద్ధవటం మండలంలోని టక్కోలి గ్రామ పంచాయతీ లో వెలసిన అభయాంజనేయ స్వామి గుడి దగ్గర మహా శివ రాత్రి పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది టిడిపి రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి నాగమునిరెడ్డి తెలిపారు వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శివరాత్రి తర్వాత రోజున 35 సంవత్స రాల నుండి అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారని వారు తెలిపారు కార్యక్రమంలో చిన్నపరెడ్డి, డాక్టర్ సురేంద్రబాబు, డాక్టర్ భవిత, శివ జయ సూర్య రెడ్డి, ఎల్లారెడ్డి, ఈతిరేష్ , బాలకృష్ణారెడ్డి, సాంబశివారెడ్డి, చిన్నయ్య, పెంచలయ్య, తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## దండు రామాంజులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం,నీరుగట్టువారిపల్లిలో వెలసిన శ్రీనీలకంఠేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఇందులో భాగంగా శనివారం కురబ కార్పొరేషన్ డైరెక్టర్ దండు రామాంజులు వారి కుటుంబ సభ్యులచే భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా దండు రామాంజులు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్స రాలుగా మహా శివరాత్రి పర్వదినాన భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు.అదే స్ఫూర్తి ఈ ఏడాది భక్తులకు అన్న ప్రసాదం గావించామన్నారు.అదేవిధంగా శ్రీనీలకంఠేశ్వరుడి ఆశీస్సులతో ప్రజ లంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.పరమేశ్వరుడి కృపా కటాక్షాలతో భవిష్యత్తులోనూ భక్తులకు అన్నప్రసాదం పంపిణి కార్య క్రమం నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో దండు ఆనంద్ మరియు దండు రామాంజుల కుటుంబ సభ్యులు,బెల్లె రెడ్డి ప్రసాద్,విశ్రాంత ఉపాధ్యాయులు రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకామాక్షి త్రేతేశ్వరుల కళ్యాణం

**పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన-మేడ**

**హత్యరాలలో పోటెత్తిన భక్తులు**





రాజంపేట, మేజర్‌న్యూస్: హత్యరాలలో కొలువైన శ్రీ కామాక్షి సమేత త్రేతేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఆలయ ప్రాంగణం లో కళ్యాణ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రాజంపేట శాసన సభ్యులు మేడ వెంకట మల్లికార్జున రెడ్డి, స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించారు. ముత్యాల తలంబ్రాలను పట్టు వస్త్రాలు తీసుకొచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పవిత్ర పుణ్యక్షేత్రమైన హత్యరాలకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి ఓంకార నాదంతో హరోం హర, ఓం నమశ్శివాయ అంటూ భక్తిశ్రద్ధలతో పూజలు చేయడంతో హత్యరాల కామాక్షి త్రేతేశ్వర స్వామి వారి క్షేత్రం శివనామ స్మరణతో మారు మోగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు ఈరోజు సంప్రదాయబద్ధంగా నిర్వహించిన కామాక్షి త్రేతేశ్వర స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా సాగింది. స్వామి వారి కళ్యాణ మహోత్సవం అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఎమ్మెల్యే పేరుపై ప్రత్యేక అర్చనలు చేసి ఆలయ చైర్మన్ వెలగచర్ల వెంకటసుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు మందరం గంగిరెడ్డిలకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ చైర్మన్ వెలగచర్ల వెంకటసుబ్బారెడ్డి ఎమ్మెల్యే మేడకు పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించి ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయం ప్రాంగణంలో వజ్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు నిర్వహించే అన్నదాన శిబిరానికి వెళ్లి వారు ఇచ్చిన అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రాజంపేట పట్టణ మరియు మండల వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, మండల జెసిఎస్ కన్వీనర్లు, మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలోనే అభివృద్ధి

**ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ఇంత అభివృద్ధి చేశాడో అది చూసి మరొకసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు శనివారం మొదట గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి కన్న స్వాగతం పలికారు. జమ్మలమడుగు మండలం మోరుగుడి గ్రామం లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ జనంతో మమేకమైన ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, ప్రజలు సమస్యలను తెలుసుకుంటూ మరొకసారి జగనన్నను ముఖ్యమంత్రి గెలిపించుకోవలసిన భాద్యత మన అందరిదే అని తెలియచేశారు. అంతేకాకుండా జగనన్న నవరత్నాల పథకాలు ప్రతి ఒక్కరి పాటించడం జరిగిందని వాటి అమలుతోనే జమ్మలమడుగు నియోజకవర్గంలో చేనేతలకు ప్రతి సంవత్సరము 24 వేల రూపాయలు అందించారన్నారు.ప్రతి ఇంటి దగ్గరికి సంక్షేమ పథకాలతో పాటు ప్రతి నెల క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

# సంకల్పమే విద్యార్థులకు గొప్పఆయుధం

**కర్నూలు సిఐ శేషయ్య**




జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : ఏమైనా సాధించడానికి సంకల్పానికి మించిన ఆయుధం మరొకటి విద్యార్థులకు లేదని కర్నూల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శేషయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక బాలాజీ హైస్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శేషయ్య మాట్లాడుతూ గత 25 సంవత్సరాల కిందట ఇదే పాఠశాలలో నేను పదవ తరగతి పూర్తి చేసి ఈ రోజు సిఐ గా పని చేస్తున్నానని తెలిపారు. లక్ష్యంతో చదివి జీవితంలో పైకి రావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చేలా చదవాలని కోరారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ బైరెడ్డి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని తెలిపారు. విలువలతో కూడిన జీవితం సాగించేందుకు పాఠశాల విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రధానోపాధ్యాయులు సూర్య మిత్ర, సీనియర్ ఉపాధ్యాయులు ఏఓ ప్రసాద్ రెడ్డి, ఖాసీం, భరత్, భాష, హృషీ, హేమలత ప్రసంగించారు. డైరెక్టర్ బి. రవీంద్రా రెడ్డి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ రావు కు పాఠశాల తరుపున రూ.10000 నగదును వితరణ చేశారు. చివరగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తులకు చలివేంద్రం ఏర్పాటు- చింతల



రాజంపేట మేజర్ న్యూస్ : ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం అయిన హత్యారాల బ్రహ్మోత్సవాల్లో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు తన తండ్రి చింతల సుబ్బరాయుడు జ్ఞాపకార్థం రెండు రోజులపాటు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాజంపేట మున్సిపాలిటీ 16వ వార్డు ఇంచార్జ్ చింతల హరీష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అత్తిరాల బ్రహ్మోత్సవాలకు త్రాగునీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, తెదేపా యువ నాయకులు చింతల ప్రశాంత్, తెదేపా సీనియర్ నాయకులు పెంచలయ్య, చంగయ్య పాల్గొన్నారు.

# గడప గడప మన ప్రభుత్వం



రాజంపేట మేజర్‌న్యూస్ : వైయస్సార్ పార్టీ వర్గీయులు శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో భాగంగా రాజంపేట మునిసిపాలిటీ 10 వ వార్డ్లోని ఎస్వీ నగర్, సాతుపల్లి, ఏబీ చంద్ర రెడ్డి నగర్లలో పార్టీనియోజకవర్గ పార్టీ నాయకుడు అకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, ఎబి శివారెడ్డి ఆధ్వర్యంలో ప్రతి గడప గడపకు వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు.రానున్న ఎన్నికలలో రాజంపేట నియోజవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మరియు పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలకు ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీ గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దండు గోపి,సత్యాల రామ కృష్ణ, బొజ్జ పెంచలయ్య, పట్టణ కన్వీనర్ కృష్ణ రావు యాదవ్ నాయకులు పాపినేని విశ్వనాథ్ రెడ్డి, రాజంపేట దాసరి పెంచలయ్య, నందలూరు సుబ్బారెడ్డి, సుబ్బరాజు, చికెన్ శ్రీను, ఉదయ్, టైగర్ హుస్సేన్, సాతుపల్లి యవత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామికి ఘనంగా పూజలు



వీరబల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని మట్లి వడ్డేపల్లి వద్ద వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శనివారం భక్తులు ఘనంగా పూజలు చేశారు మాఘ పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు జరిపారు ఈ కార్యక్రమంలో ముందుగా గణపతి పూజ, కార్యక్రమం నిర్వహించి అనంతరం నవగ్రహ పూజ, అష్టదిక్పాలకు పూజ, పంచపాలక పూజలు చేసి అనంతరం పంచామృతంతో అభిషేకం శాస్త్రవేత్తకంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి శ్రీ వెంకటేశ్వర స్వామికి వైభవంగా పూజ నిర్వహించారు.

# వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు పటిష్ట బందోబస్తు

రాయచోటి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లను కమిటీ చైర్మన్ విజయ, ఈవో రమణారెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథరామి రెడ్డి తో కలసి డి.ఎస్.పి మహబూబ్ బాషా, అర్బన్ సీఐ సుధాకర్ రెడ్డి పరిశీలించారు.ఉత్సవాలలో ప్రధాన ఘట్టాలు అయిన నంది వాహనం,అగ్ని గుండం,మహా నైవేద్యం, రథోత్సవ కార్యక్రమాలకు లక్షకు పైగా కర్ణాటక భక్తులు హాజరవుతారన్నా అంచనాతో మున్సిపల్ అధికారులు, ఇతర శాఖల అధికారుల సమన్వయముతో ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు.ఏర్పాట్ల పరిశీలనలో పాల్గొన్న ఎస్సైలు భక్తవస్థలం,జీవన్ ,మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# నిరంతరం ప్రజలతో పంతగాని మమేకం



ఓబులవారిపల్లి, మేజర్‌న్యూస్: టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్ ప్రజలతో మమేకమవుతున్నారు. శనివారం రైల్వే కోడూరు లోని ఆయన కార్యాలయంలో పెద్ద ఎత్తున వచ్చిన ప్రజలు యువతతో ఆయన ప్రస్తుత రాజకీయాలపై చర్చిస్తూ, రాబోయే ఎన్నికల్లో జనసేన-టిడిపి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఎంతో చరిత్ర గల పార్టీ టిడిపి అని, ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి అరాచక పాలన కొనసాగుతుందని, మళ్లీ రాష్ట్ర ప్రజలు ప్రశాంతంగా జీవించాలన్న, గా అభివృద్ధి పథంలో నడవాలన్న చంద్రబాబు నాయకత్వంలో టిడిపి ప్రభుత్వం రావాలని కోరారు. రాజకీయాలపై యువత పెద్ద ఎత్తున దృష్టి సారించాలని, ఎందుకంటే భవిష్యత్తు యువతదేనని, అందుకే టిడిపిలో కూడా యువతకు పెద్దపీట వేస్తూ పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పనిసరిగా న్యాయం చేస్తారని ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేస్తే టిడిపి విజయంతో పాటు అభివృద్ధి కూడా అందుతుందని ఆయన తెలిపారు.

# చిన్నారులకు విద్యాసామాగ్రి పంపిణీ

రాజంపేట మేజర్ న్యూస్ : రాజంపేట పట్టణంలోని బాలసదన్ చిన్నారులకు శనివారం కాస్మో సంస్థ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, తినుబండారాలు, శీతల పానీయాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాస్మో టీం నాయకులు జవ్వాజి సాయి సందీప్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆర్థిక రంగంలో ముందుకు పరిగెడుతున్న కాస్మో సంస్థ తమ అభివృద్ధి మాత్రమే కాక పేదల అభ్యున్నతి కూడా ధ్యేయంగా పెట్టుకుని ముందుకు సాగుతోందని తెలిపారు. అనాధ శరణాలయాలకు తోచినంత సాయం చేయడంతో పాటు పేద విద్యార్థుల విద్యా ప్రగతి కోసం నిరంతరం పాటుపడుతోందని అన్నారు. కాస్మో సంస్థ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతూ పేదలు, అనాథలు, నిరాశ్రయులకు సాయి మందిరం ముందు వరుసలో ఉంటుందని పేర్కొన్నారు. తమ టీం ఇప్పటికే 150 మంది వరకు విస్తరించిందని, ముమ్ముందు మరింత ప్రగతి సాధించి సమాజానికి తమ వంతు సేవ, సహాయ-సహకారాలు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాస్మో సంస్థ సభ్యులు నాగార్జున, మణి, వెంకటేష్, తేజ, ప్రశాంత్, పెంచలయ్య, సుకుమార్, సురేష్, రామయ్య పాల్గొన్నారు.

# చల్లా ఆధ్వర్యంలో అన్నదానం



ప్రొద్దుటూరు, అర్బన్ మేజర్ న్యూస్: పదిమందికి సహాయం చేయడం లోనే తనకు ఆనందం వుంటుందని రాష్ట్ర బిసి ఉపాధ్యక్షులు, సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘము స్థానిక శ్రీ కృష్ణాలయం ఛైర్మన్, జిల్లా షూటింగ్ బాల్ కమిటీ ఛైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ . స్థానిక రెండో శనివారం మైదుకూరు రోడ్డు లోని అన్వర్ హల్ వద్ద దాదాపు 850 మందికి మహా అన్నదాన పుణ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ ధనం ఎంత సంపాదించిన ప్రజలలో గుర్తింపు రాదని, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తేనే ప్రజలు మనను గుర్తుంచుకుంటారని వివరించారు. గత 2 సంవత్సరాలు గా తాను ప్రతి శనివారం, పౌర్ణమి రోజు అన్నదానం నిర్వహిస్తూ ప్రొద్దుటూరు పట్టణానికి వివిధ రకాల పనుల నిమిత్తం వచ్చే పేదవారికి సమయానికి ఆహారం అందిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలోచల్లా రవిశంకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి టెక్నికల్ సింపోసియంలో మిట్స్ విద్యార్థుల ప్రతిభ



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలో గల మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు చదువుతున్న విద్యార్థులు కడపలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాతీయస్థాయి టెక్నికల్ సింపోసియంలో ప్రతిభ కనబరిచారు. బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగంలో రెండవ సంవత్సరము చదువుతున్న ఆర్.జ్యోతి ప్రకాష్ మరియు మూడవ సంవత్సరము చదువుతున్న వి.మహేంద్ర పరిశోధన పత్ర పోటీలలో మొదటి బహుమతి పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రము, షీల్డ్‌ను అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈపోటీలలో గెలుపొందిన విద్యార్థులను కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,విభాగాధిపతి డాక్టర్ కుసుమ తదితరులు అభినందనలు తెలిపారు.

# ప్రజా ఆశీర్వాద యాత్ర



బద్వేలు మేజర్‌న్యూస్ : బద్వేలు నియోజకవర్గం, బద్వేలు మునిసిపాలిటీ పరిధిలో శనివారం సాయంత్రం చాకలి వీధి, చౌడమ్మ వీధి, అశోక్ నగర్, దూదేకుల వీధి, మొండివారి వీధి, అశోక్ నగర్ 1,2,3 వీధులు , జాంబవతి నగర్, రూపారాం పేట లలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో ని ప్రజలకు వివరిస్తూ, బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జా రోశన్న సైకిల్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరిన యువనేత రితేష్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో భాగంగా యువనేత రితేష్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జాతో ప్రజలు వారి ఇబ్బందులను, సమస్యలను, డ్రైనేజీ సమస్య, నీటి సమస్య, విన్నవించుకోగా అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే మీ ప్రతీ సమస్యలను పరిష్కరిస్తామని మాట ఇచ్చిన యువనేత రితేష్ రెడ్డి,అభ్యర్థి బొజ్జా రోశన్న ప్రచారంలో తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, యువకులు పాల్గొన్నారు..

# అభివృద్ధి జరగాలంటే టిడిపి అధికారంలోకి రావాలి: ప్రవీణ్ రెడ్డి



ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్: స్థానిక మునిసిపల్ పరిధిలో సరస్వతి విద్యా మందిర్ రోడ్డు శనివారం సాయంత్రం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలతో,రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే టిడిపి అధికారంలోకి రావాలని టిడిపి ఇన్‌చార్జి జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ,మాజీ ఎక్స్ కౌన్సిలర్ తాటి శ్రీనివాస్ యాదవ్ , మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ,తమ్మిశెట్టి శ్రీనివాసులు, గోపీనాథ్,తమ్మిశెట్టి సురేంద్ర,బండి ఆనంద్, గుర్రం దావీదు, షేక్ కమల్ భాష, బందారు గుర్రప్ప, ఇమామ్ హుస్సేన్ గోపారం భాష,ప్రొద్దుటూరు రూరల్ మండలం కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి,ద్వారకా నగర్ కిట్టు, శ్రీనివాసులరెడ్డి, గంగా సుధాకర్ యాదవ్ , కొర్రపాడు సర్పంచ్ ధని రెడ్డి శ్రీనివాసుల రెడ్డి,41 వార్డ్ శూలం శివప్రసాద్,37 పొట్టిపాటి గంగాధర్,36 వార్డ్ కృష్ణారెడ్డి,39 వార్డ్ పాణ్యం సుబ్బరాయుడు,35 వార్డ్ అంపావతిన నాగ సుబ్బరాయుడు, ముదిరెడ్డి రామ్మోహన్ రెడ్డి,33 వార్డ్ ఉస్మాన్,పూల వెంకటేష్, 39 వార్డ్ చారి,6 వార్డ్ కమల్ భాష,టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెను జిల్లా చేసి శ్రీకృష్ణ దేవరాయులు పేరుపెట్టాలి

- రాయలసీమ బలిజ సేవా సమితి డిమాండ్



మదనపల్లె,మేజర్ న్యూస్ : చారిత్రాత్మక నేపథ్యం కలిగిన మదనపల్లెను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని,అలాగే మదనపల్లె జిల్లాకు శ్రీకృష్ణ దేవరాయులు పేరు పెట్టాలని రాయలసీమ బలిజ సేవా సమితి డిమాండ్ చేసింది. శనివారం స్థానిక గాంధీ రోడ్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి రాయలసీమ బలిజ సేవా సమితి అధ్యక్షులు వైశ్యా బ్యాంకు రమణ,గౌరవ అధ్యక్షులు రవీంద్ర, కార్యదర్శి మునిగోపాల కృష్ణ,ఉపాధ్యక్షులు గిరీష్, సురేంద్ర, చుక్కా రామ్మోహన్,గురు ప్రసాద్,ఇంజనీర్ నాగరాజు, సుధాకర్, శంకర్, బాలమాలి శేఖర్‌లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమను రతనాల సీమగా పాలించి,ఆంధ్రుల కీర్తిని,తెలుగు బాషా ఔన్నత్యాన్ని దేశ విదేశాలకు వాటి చెప్పిన మేధావి,విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయల వారసులుగా రాయలసీమ బలిజ సేవాసమితి ఏర్పాటు చేసి,అభివృద్ధి,సేవా కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 2 కోట్ల మంది కాపు,బలిజ సామాజిక వర్గ ప్రజలు ఉన్నారన్నారు.రాష్ట్ర రాజకీయాలను శాసించే శక్తి,సత్తా, బలమైన ఓటు బ్యాంకు కలిగి వున్నా బలిజ సామాజిక వర్గానికి ఎటువంటి న్యాయం జరగలేదని వెల్లడించారు.ఒక్కో నాయకుడి పేరుతో ఒక్కో జిల్లా ఏర్పాటు చేశారని కాపు,బలిజ సామాజికవర్గాన్ని అణగదొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాయలసీమని రతనాల సీమగా పరిపాలించిన శ్రీకృష్ణ దేవరాయులు పేరు మీద మదనపల్లె కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని మదనపల్లి పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎంపీలకు విజ్ఞప్తి చేశారు.అలాగే మదనపల్లి కేంద్రంగా శ్రీకృష్ణదేవరాయల జిల్లా ప్రకటించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండుకు కాపు,బలిజ నాయకులు మద్దతు ఇవ్వాలని కోరారు.

# మేఐహెల్ప్ ఫౌండేషన్‌కు విరాళం




జమ్మలమడుగు మేజర్ న్యూస్ : మే ఐ హెల్ప్ ఫౌండేషన్ వారు చేస్తున్న సేవలను గుర్తించి బాలాజీ హై స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం విరాళం అందజేశారు శనివారం :జమ్మలమడుగు నందు బాలాజీ స్కూల్ నందు ఫేర్వెల్ పార్టీ సందర్భంగా స్కూల్ యాజమాన్యం మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సేవలను గుర్తి విద్యార్థులకు వివరించారు.స్కూల్ యాజమాన్యం ,ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చేస్తున్న సేవలను గుర్తించి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు కి పది వేల రుపాయలు విరాళం అందించారు.ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు మాట్లాడుతూ త్వరలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలియజేసి విరాళం అందించిన బాలాజీ స్కూల్ యాజమాన్యానికి మరియు విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు,సుబహాన్,గురు రాజశేఖర్,అహమద్ హుస్సేన్ మరియు తదితరులు పాల్గొన్నారు.ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను 91 82972 53484, 91 9182244150. సంప్రదించ వలసిందాలన్నారు.

# రాష్ట్ర స్థాయి కి ఎంపికైన శ్రీ నలంద విద్యార్థి

సిద్దవటం, మేజర్‌న్యూస్: ఫిబ్రవరి 9, 10 తేదీల్లో బద్వేల్ బాలురు ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ మనక్ పోటీలు నిర్వహించిన విషయం విధితమే. ఈ పోటీలలో అత్యంత ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపిక య్యారని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణస్వామి తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో మైక్రోస్కోప్‌ను సాధారణ వ్యక్తులకు సైతం అందుబాటులో ఉండే విధంగా ఎలా తయారు చేయవచ్చునని 9వ తరగతికి చెందిన జగన్మోహన్ అనే విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఈ విద్యార్థి చిత్తూరు జిల్లా పలమనేరులో ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరగబోయే రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ మనక్ పోటీలలో నమూనాను ప్రదర్శిస్తూ, మైక్రోస్కోప్ యొక్క పనితీరును వివరిస్తున్నారని వారు తెలిపారు. ఈ విద్యార్థిని మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల కరస్పాండెంట్ బాలు అభినందించారు.

# టీటిడి మంగళ సూత్రాల తయారీ పేరిట వ్యాపారాలొద్దు

**- స్వర్ణకారులకు సిఎం ఇచ్చిన హామీలను అమలు చేయాలి - విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు అప్పినపల్లి భాస్కరాచారి**



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు విజయనగరం జిల్లాలో ఇచ్చిన వాగ్దానాలలో భాగంగా స్వర్ణకారులకే తాళి బొట్లు తయారు చేసుకునే హక్కును కల్పించాలని రాష్ట్ర స్వర్ణకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యని ర్వహణ కార్యదర్శి, విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం అయన మాట్లాడుతూ స్వర్ణకారులపై పోలీసుల వేధింపులకు విముక్తికై 272 జీవోలో మార్పులు చేయాలని కోరారు. స్వర్ణకారుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, స్వర్ణకారులకు 50 సంవత్సరాలకే పింఛన్ సదుపాయం కల్పించా లన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన నాలుగు వాగ్దా నాలిచ్చి ఇప్పటికి 58 నెలలైనా అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కార్పొరేట్ వ్యవస్థ పెరిగిపోయి స్వర్ణాభరణాలు తయారు చేసే స్వర్ణకారులకు పనిలేకుండా పోతోందని, చాలీచాలని ఆదాయంతో స్వర్ణకార కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయిన్నారు. అయితే ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం మంగళ సూత్రాల తయారి పేరుతో వ్యాపారం ప్రారంభించడం దానివల్ల కొద్దిపాటి చిన్న పనులు కూడా స్వర్ణకారులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని, దీనిపై ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ఈ కార్యక్రమం అమలును ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. 2005లో ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎస్ అజయ్ కలాం స్వర్ణకార సంఘాలు పూర్తి వివరాలు ప్రభుత్వానికి చెప్పి ఆ ప్రక్రియని ఆపించడం జరి గిందని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్వర్ణకారులకి ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా టీటీడీ ద్వారా ఎనిమిది లక్షల స్వర్ణ కుటుంబాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 152 యూనియన్లు, ఒక లక్ష అరవై రెండువేల కుటుంబాలు స్వర్ణ వృత్తి చేస్తూ ఉన్నాయని, ఈ ప్రక్రియ ప్రస్తుత టిటిడి చైర్మన్ తీర్మానం చేసి నాలుగు కోట్లకి మంగళ సూత్రాలు ఆర్డర్ కూడా ఇవ్వడం జరిగిందని, కనుక దీనిపై గ్రీవెన్స్ సెల్ లో రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదులు ఇస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రీ వేణుమాధవ్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం చేస్తున్నామన్నారు. తమ న్యాయమైన డిమాండుపై ముఖ్యమంత్రి స్పందించి నోటిఫికేషన్ వెలువడే లోపు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నేల మల్లేశ్వర స్వామి ఆలయంలో నిస్సార్ ప్రత్యేక పూజలు..



నిమ్మనపల్లి మేజర్‌న్యూస్ : మదనపల్లె వైసీపీ ఇంఛార్జి నిస్సార్ అహ్మద్ నిమ్మనపల్లె మండలం తవలం గ్రామపంచాయతిలోని శ్రీ నేల మల్లేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వచ్చే ఎన్నికల్లో నిమ్మనపల్లి మండల ప్రజలు తనను వైసీపీ ఎమ్మెల్యే ప్రత్యేక గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నిసర్ వెంట వైసిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల చట్టానికి తూట్లు



కమలాపురం మేజర్‌న్యూస్ : భవన నిర్మాణ కార్మిక చట్టానికి రాష్ట్ర ప్రభుత్వం తూట్ల పొడుస్తుందని భవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకుడు ఎన్ రాధాకృష్ణ అన్నారు, బుధవారం కమలాపురంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో రాధాకృష్ణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేసి సాధించుకొన్న భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక చట్టాన్ని నేడు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేసి%శీ%ధని సంక్షేమ బోర్డు లోని 18 వందల కోట్ల రూపాయలను దారి మల్లించి కార్మికుల పొట్ట కొట్టాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు, అలాంటి జగన్ మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీ డిపాజిట్లు గల్లంతు చెయ్యడానికి భవన నిర్మాణ కార్మికులు సంసిద్ధంగా వున్నారని తెలిపారు, నాణ్యతలేని మద్యం వల్ల రాష్ట్రంలో వేలాది మందికి అవయవాలు దెబ్బతిని చిన్నావయసులోనే మరణించారని నేడు వారి కుటుంబాలకు ఆదాయం లేక కుటుంబ పోషణ భారమై దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు, సమావేశంలో కమలాపురం మండల తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేసి ఈ కమ్యూటీలో యస్. నరసింహరెడ్డి డి. శివకుమార్ బి శ్రీనివాసులు కె వెంకటేష్ యస్. వెంకటరమణ డి. సుబ్బారావు కె సురేష్ యస్. జనార్దన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు ఇంకా ఈ సమావేశంలో పాలొన్నవారు అంజి ఎన్ నరసింహులు జి.అనిల్ ఎం.మధు ఎం. శివకుమార్ పి. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు..

# పార్టీ బలోపేతం కృషి చేస్తా

**వైసిపి జిల్లా యువజన కార్యదర్శి కొమ్ము రఘు రాముడు**



యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : వైసిపి జిల్లా యువజన కార్యదర్శిగా యర్రగుంట్ల సుందర య్య నగర్ చెందిన కొమ్ము రఘు రాముడు నియమితులయ్యారు. ఆ మేరకు జిల్లా పార్టీ కార్యాలయం నుండి శనివారం ఉత్తర్వులు అందాయని కొమ్ము రఘు రాముడు తెలిపారు. ఈ సందర్భంగా కొమ్ము రఘు రాముడు మాట్లా డుతూ పార్టీకి చేస్తున్న సేవకు గుర్తింపుగా పార్టీ అధిష్టానం ఈ పదవి నివ్వడం చాలా సంతోషం గా ఉందన్నారు. ఇందుకు కారణమైన ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి , ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షుడు సురేష్ బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబో వు సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని, అలాగే ఈ పదవి నాకు మరింత బాధ్యతను పెంచిందని కొమ్ము రఘు రాముడు తెలిపారు.

## శివరాత్రికి భక్తులకు అన్నప్రసాదం పంపిణి

**హాజరైన మాజీ ఎమ్మెల్యే,టిడిపి నాయకులు షాజహాన్ బాషా**

మదనపల్లె,మేజర్ న్యూస్ : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రామాచార్లపల్లెకు చెందిన ఎస్.యుగంధర్ భక్తులకు శనివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఆహ్వానం మేరకు అన్న ప్రసాద కార్యక్రమానికి మరియు పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మదనపల్లి మాజీ శాసనసభ్యులు,తెలుగుదేశం నాయకులు షాజహాన్ బాషా,టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ హాజరయ్యారు. ఇందులో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వారి చేతుల మీదుగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుగంధర్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయన్నారు. వేడుకలకు ప్రజలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారన్నారు. ఆ మహా శివుడి ఆశీస్సులతో ప్రజల సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాదెళ్ల విద్యాసాగర్,నవీన్ చౌదరి,కత్తి హరి,పూల మోహన, దేవేంద్ర,పద్మనాభం,డిష్ చలపతి,నాదెళ్ల శివన్న,సంగం హరి,షంషీర్,రఘుపతి నాయుడు,జీవి నాయుడు,రామచంద్ర నాయుడు,ఒంటికొండ రెడ్డప్ప, రామయ్య,బోయపాటి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

**ఏ.పి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్**



కమలాపురం, మేజర్‌న్యూస్ : క్రీడలు ఆడటం ద్వారా ఆరోగ్యం పెంపొందించు కోవచ్చని ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ పి విజయలక్ష్మి అన్నారు, శారీరక, మానసిక ఆరోగ్యం కూడా క్రీడల ద్వారా మెరుగుపడుతుందని అన్నారు, క్రీడలు యువతకు జీవితంలో ఒక భాగం కావాలన్నారు, కడప నగరంలోని ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నందు నెహ్రూ యువకేంద్ర సహకారంతో కానాల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మై భారత్ వికసిత భారత్ - నారీ శక్తి ఫిట్నెస్ రన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు పరుగు పందెం నిర్వహించారు, ఈ క్రీడలలో ఎనిమిది టీమ్ లు పాల్గొనగా అందులో గెలిచిన టీమ్ కు బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో కానాల సేవా ట్రస్ట్ అధ్యక్షుడు ఈశ్వరయ్య, సఖి ఫౌండేషన్ షేక్ రహమతున్నిష, పాఠశాల పి ఈ టి వసంత, అరుణ కుమారి, పాఠశాల సిబ్బంది,విద్యార్థినిలు పాల్గొన్నారు..

## పేకాట ఆడుతున్న ఎనిమిది మంది అరెస్ట్

**జూదరుల వద్ద రూ.14, 110 నగదు సీజ్...**



నిమ్మనపల్లి మేజర్ న్యూస్ : పేకాట ఆడుతున్న ఎనిమిది మంది పేకాటరాయుళ్లను పోలీసులు అరెస్టు చేశారు. పేకాట రాయుళ్ల అరెస్టుకు సంబంధించి నిమ్మనపల్లి ఎస్సై లోకేష్ రెడ్డి శనివారం మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిమ్మనపల్లి మండలంలోని రెడ్డివారిపల్లి పంచాయతీ, సోమ్మానుపల్లి కాలనీలో పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు ముందస్తు సమాచారం అందింది అన్నారు. ఈ మేరకు వెంటనే సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి 8 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నామన్నారు. పట్టుబడిన జూదరుల చెంత రూ.14,110 వేలు నగదును సీజ్ చేసిన అనంతరం వారిమీద ఏపీ గేమింగ్ యాక్ట్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు.

## కళాశాలలో 13వ తేదీన ద్వితీయ స్నాతకోత్తవ దినోత్సవం

**కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సలీం భాష**



కమలాపురం, మేజర్ న్యూస్ : కడప నగరంలోని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో ద్వితీయ స్నాత కోత్సవ దినోత్సవాన్ని నిర్వహి స్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి సలీం భాష తెలి పారు, ఈ సందర్భంగా శని వారం ఆయన మాట్లాడుతూ 13వ తేదీన జరగబోయే స్నాత కోత్సవ దినోత్సవానికి ముఖ్య అతిథిగా యోగివేమన విశ్వవి ద్యాలయం ఉపకులపతి చిం తా సుధాకర్, అతిథిగా కళా శాల ఉన్నత విద్య కమిషనర్ పోలా భాస్కర్, హాజరవుతున్నట్లు తెలియజేశారు, ఈ గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా 2018 -21 మరియు 2019 -22 విద్యా సంవత్సరములలో డిగ్రీని పూర్తి చేసుకున్న విద్యార్థులకు కాన్వకేషన్ పట్టాలను అందజేయడం జరుగుతుందని, కావున ఆ రెండు విద్యా సంవత్సరంలలో డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులంతా ఈనెల 13వ తేదీన కళాశాలలో జరిగే దినోత్స వానికి హాజరయ్యి పట్టాలు అందుకోవాలని కోరారు..